RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 | సంచిక : 200 | శనివారం 15 - 02 - 2025 | ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ | అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ | పేజీలు : 08 | వెల : 2 రూ/-

## ఉక్రెయిన్‌పై పుతిన్‌తో మాట్లాడా

చర్చలకు అంగీకరించిన రష్యా అధ్యక్షుడు

ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

ఉక్రెయిన్ అధ్యక్షుడితోనూ సుదీర్ఘ మంతనాలు



వాషింగ్టన్/మాస్కో: రష్యా దురాక్రమణతో దండెత్తిన దరిమిలా దాదాపు నాలుగేళ్లుగా రావణకాష్టంగా రగిలిపోతున్న ఉక్రెయిన్ భూభాగాల్లో శాంతిపవనాలు వీచే అవకాశాలు మెరుగుపడ్డాయి. ఉక్రెయిన్ యుద్ధానికి చరమగీతం పాడటమే లక్ష్యంగా మిగతా 2లో

## నాకు మరణశిక్ష పడేలా ఉంది

ఎవరో ఫేస్‌బుక్‌లో పోస్ట్‌లు పెడితే..

దానికి నన్ను బాధ్యుడ్ని చేస్తూ.. నాకు మరణశిక్ష

విధించాలని పలువురు కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు.



వాషింగ్టన్ : ఎవరో ఫేస్‌బుక్‌లో పోస్ట్‌లు పెడితే.. దానికి నన్ను బాధ్యుడ్ని చేస్తూ.. నాకు మరణశిక్ష విధించాలని పలువురు కోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. నాకు మరణశిక్ష పడేలా ఉంది అని' మెటా సీఈవో మార్క్ జూకర్‌బర్గ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇటీవల జో రోగన్ పాడ్‌కాస్ట్ లో మిగతా 2లో

## భారాస అగ్ర నేతలు సర్వేలో పాల్గొని చిత్తశుద్ధి నిరూపించుకోవాలి



- తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే రాష్ట్రాలన్నింటికీ మార్గదర్శకంగా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
- కొంత మంది సర్వేలో పాల్గొనకుండా తమ సమాచారాన్ని ఇవ్వకపోవడంతో ఫిబ్రవరి 28 వరకు గడువు పొడిగించినట్లు చెప్పారు.

కరీంనగర్: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మిగతా 2లో

## రుణం కట్టలేదని ఇంత దారుణమా

తప్పును ఒప్పుకోవడాన్ని స్వాగతిస్తున్నా..

తీసుకున్న లోన్ కట్టలేదని జనగాం జిల్లా కొడకండ్ల మండలం ఏడునుతుల గ్రామానికి చెందిన ఓ రైతు ఇంటి గేటును బ్యాంక్ అధికారులు తొలగించి తీసుకెళ్లారు.

ఈ ఘటన జిల్లావ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారడంతో.. మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా స్పందించి..

బ్యాంకు అధికారుల తీరును ఖండించారు.

రుణం కట్టలేదని..

ఇంత దారుణమా అని ప్రశ్నించారు.

ఈ ఘటనపై ఆయన ట్వీట్లో ఇలా రాసుకొచ్చారు.

**మీ ప్రతాపం సీఎం రేవంత్‌పై చూపించగలరా...?**



తీసుకున్న లోన్ కట్టలేదని జనగాం జిల్లా కొడకండ్ల మండలం ఏడునుతుల గ్రామానికి చెందిన ఓ రైతు ఇంటి గేటును బ్యాంక్ అధికారులు తొలగించ తీసుకెళ్లారు. ఈ ఘటన జిల్లావ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారడంతో.. మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మిగతా 2లో

## కర్నూలు జిల్లాకు సంజీవయ్య పేరు పెట్టాలి



- అంబేద్కర్ తర్వాత గొప్ప నేత సంజీవయ్య అన్న వీహెచ్
- కర్నూలులో సంజీవయ్య స్మృతివనం నిర్మాణంలో పురోగతి లేదని వ్యాఖ్య
- ప్రతిపక్ష నేతలపై కేంద్ర ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయిస్తోందని మండిపాటు

కర్నూలులో సంజీవయ్య స్మృతివనం నిర్మిస్తామని వైసీపీ ప్రభుత్వ హయాంలో సీఎం జగన్ చెప్పారని... మిగతా 2లో

## జేఈఈ టాపర్ మనోజ్ఞను అభినందించిన మంత్రి నారా లోకేశ్



- కష్టానికి ప్రత్యామ్నాయం లేదన్న మంత్రి లోకేశ్
- జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే కష్టపడాల్సిందేనని వ్యాఖ్య
- మనోజ్ఞ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించిన మంత్రిల
- జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి కష్టపడటం ఒక్కటే మార్గం, ఎటువంటి దగ్గర దారులు ఉండవని ఏపీ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు.

జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి కష్టపడటం ఒక్కటే మార్గం, మిగతా 2లో

## అమెరికాలో ప్రధాని మోదీకి ప్రవాస భారతీయుల ఘన స్వాగతం

**అమెరికాలో ప్రధాని మోదీకి ఘన స్వాగతం**

రెండు రోజుల పర్యటన కోసం అమెరికా వెళ్లిన ప్రధాని మోదీ

వాషింగ్టన్ డీసీ చేరుకున్న ప్రధానికి యూఎస్ అధికారులు, ఎన్నారైల గ్రాండ్ వెల్‌కమ్

తనకు ఘన స్వాగతం పలికిన ప్రవాస భారతీయులకు మోదీ కృతజ్ఞతలు



వాషింగ్టన్ డీసీ:ప్రధాని నరేంద్ర మోదీ రెండు రోజుల పర్యటన కోసం అమెరికా చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు

## ఓబీసీల కలను నిజం చేస్తాం..

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై డిప్యూటీ సీఎం భట్టి**

రాష్ట్రంలో నిర్వహించిన సమగ్ర సామాజిక, ఆర్థిక, కులగణన సర్వేలో పాల్గొనని వారి కోసం మరోసారి సర్వే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

తద్వారా వారి వివరాలను కూడా సేకరించనుంది. ఈ నెల 16 నుంచి 28 వరకు ఈ సర్వే నిర్వహించనున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.



హైదరాబాద్: రాష్ట్రంలో నిర్వహించిన సమగ్ర సామాజిక, ఆర్థిక, కులగణన సర్వేలో పాల్గొనని వారి కోసం మరోసారి సర్వే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తద్వారా వారి వివరాలను కూడా సేకరించనుంది. మిగతా 2లో

## చండూరు బీఆర్ఎస్ నాయకులు మాజీ కౌన్సిలర్ అన్నపర్తి శేఖర్ అక్రమ అరెస్ట్

- ఆచూకీ పై ఆందోళనలో కుటుంబసభ్యులు
- అధికార పార్టీ నేతలే కిడ్నాప్ చేయించారన్న కుటుంబసభ్యులు
- ఉదయం తమకు ఎటువంటి సమాచారం లేదన్న చండూరు పోలీసులు
- నాటకీయ పరిణామాల మధ్య మధ్యాహ్నం అరెస్టు చూపించి, సాయంత్రం కోర్టులో హాజరు పరిచిన పోలీసులు

**చండూరు, ఫిబ్రవరి 14, తెలంగాణ సేన న్యూస్ :** నల్లగొండ జిల్లా చండూరు మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి సభ్యురాలి భర్త తాజా మాజీ చండూరు మున్సిపల్ నాల్గవ వార్డు కౌన్సిలర్ అన్నపర్తి శేఖర్ ను శుక్రవారం తెల్లవారుజామున ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు కిడ్నాప్ చేశారు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు శుక్రవారం తెల్లవారుజామున మూడు గంటల ప్రాంతంలో గుర్తుతెలియని నలుగురు వ్యక్తులు కారులో వచ్చి తమ ఇంటి తలుపు తట్టారని ఆ సమయంలో తన భర్త శేఖర్ లేచి ఎవరు అని ప్రశ్నించగా ఏమి పట్టించుకోకుండా నలుగురు వ్యక్తులు శేఖర్ని తీసుకొని వెళ్లారని అడ్డుకోపోయినా శేఖర్ భార్యను తోసేసి కారులో ఎక్కించుకొని వెళ్లారని, శేఖర్ భార్య సంతోష అడ్డుపడి గట్టిగా అడగడంతో మేము పోలీసులు అని చెప్పి తీసుకెళ్లారని తెలిపింది. దీంతో ఆమె ఏం చేయాలో తోచక బోరున విలపించ సాగింది. కొద్దిరోజులుగా అధికార పార్టీ నేతలతో శేఖర్ కు వివాదాలు ఉన్నాయని, ఆ వివాదాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నేతలే కిడ్నాప్ చేయించి ఉంటారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. దీంతో విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, పార్టీ నేతలు శుక్రవారం ఉదయం చండూరు పోలీస్ స్టేషన్లో పోలీసులను సంప్రదించగా తమకు ఎటువంటి సమాచారం లేదని పోలిసులు తెలిపారు.ప్రశ్నించే వారిని అణచివేయాలని చూస్తున్న అధికార కాంగ్రెస్ పార్టీ - బిఆర్ఎస్ పార్టీ చండూరు మండల అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న అధికార కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమవుతున్నందున అధికారులను నాయకులను పార్టీ నేతలను తన వంతుగా ప్రశ్నిస్తున్నందున జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీ నేతలు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నపర్తి శేఖర్ ని కిడ్నాప్ చేయించారని ఇది ముమ్మాటికి కాంగ్రెస్ పార్టీ అండదండలతో పోలీసులు ఆడుతున్న ఆటలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న అన్నారు. అధికారులు స్పందించి తక్షణమే శేఖర్ ఆచూకీ తెలపాలని, ఆయన చేసిన తప్పేంటో నిరూపించి చట్టపరంగా చర్యలు తీసుకోవాలి కానీ ఇటువంటి అనైతిక చర్యలు చేపడితే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.



**నాటకీయ పరిణామాల మధ్య అరెస్టు చూపించిన పోలీసులు**

ఉదయం నుండి ఎన్నిసార్లు చండూరు పోలీసులను సంప్రదించిన అసలు శేఖరు ఎవరు మేము ఎవరిని అరెస్టు చేయలేదని, మాకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. దీంతో మరింత ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు స్థానిక మీడియా ప్రతినిధులను ఆశ్రయించగా వారు వెంటనే వివిధ ఛానల్లల్లో వార్తలు ప్రసారం చేయగా.... వెంటనే స్పందించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు హైకోర్టును ఆశ్రయించగా, మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హుటా హుటిన హైదరాబాదు నుండి నల్లగొండకు చేరుకొని ఎస్పీని, డీఎస్పీ ని కలిసి విషయాన్ని వివరించారు. దీంతో ఒక్కసారిగా ఉక్కిరిబిక్కిరి అయిపోయిన పోలీసులు తాము ఆలోచించింది ఒకటి, ఇక్కడ జరిగేది ఒకటి అని తప్పని పరిస్థితిలలో శేఖర్ కిడ్నాప్ కాలేదని, తామే అరెస్టు చేశామని ప్రకటించక తప్పలేదు. అయినప్పటికీ తప్పుడు కేసులకు జంకేది లేదన్నట్టుగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నల్లగొండకు చేరుకున్నారు. వెంటనే శేఖర్ ని నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించి అక్రమ కేసులు బనాయించారు.

**కోర్టులో హాజరు పరిచే కాడ కూడా నాటకాలే**



జిల్లా ఎస్పీని కలిసిన మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

పోలీసులు ఊహించింది ఒకటైతే జరిగింది ఒకటైందన్న ఆందోళనతో పోలీసులు కోర్టులో హాజరుపరిచేందుకు సమయం ఉన్నప్పటికీ కావాలని తాత్సారం చేసి మధ్యాహ్నం 3 గంటలకు నల్లగొండ ప్రభుత్వ దావఖానలో ఆరోగ్య పరీక్షలు చేయించి కోర్టుకు తీసుకొచ్చారు. తీరా అక్కడికి వచ్చేసరికి శేఖర్ తరపున న్యాయవాదులు బెయిల్ పిటిషన్ వేయుటకు సిద్ధంగా ఉన్నారు. అది గమనించిన పోలీసులు ఎలాగైనా రిమాండ్ చేసి జైలుకు పంపియ్యాలన్న దురుద్దేశం తోటి తిరిగి మరల నల్లగొండ రూరల్ పోలీస్ స్టేషన్కు సేకరణ తరలించి... తీరా కోర్టు సమయం ముగిసిన తర్వాత సాయంత్రం 5.30 గం. లకు తీసుకొచ్చారు.

**కోరిక నెరవేర్చుకున్న ఎమ్మెల్యే ఊపిరి పీల్చుకున్న పోలీసులు**

గత కొంతకాలంగా స్థానిక శాసనసభ్యులు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని చెప్పి కంట్లో నలుసు లాగా తనకు కొరకరాని కొయ్యగా మిగిలినటువంటి శేఖర్ను ఎలాగైనా ఇబ్బందులకు గురి చేయాలన్న తన కోరిక తుదకు ఈ రకంగా నెరవేరినట్లు అయిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా జి హుజూర్ లాగా పోలీసులు కూడా బాస్ కిచ్చిన మాట ప్రకారం శేఖర్ ని జైల్లో పెట్టి ఊపిరి పీల్చుకున్నారని ప్రజల్లో చర్చ జరుగుతుంది.

## రాష్ట్రంలో లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది



- తెల్లవారుజామున వైసీపీ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ని హైదరాబాద్ పోలీసుల సహకారంతో విజయవాడ పోలీసులు అరెస్ట్ చేశారు.
- ఆయనను స్థానిక ప్రభుత్వ అనుమతులు అనంతరం నేరుగా విజయవాడ కు తరలిస్తున్న సంగతి తెలిసిందే.

తెల్లవారుజామున వైసీపీ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ని హైదరాబాద్ మిగతా 2లో

# కార్యకర్తలకు అన్నలా ఉంటా...

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భరోసానిచ్చారు. ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన పార్టీ ప్రజాప్రతినిధులు, నేతలతో సమావేశం సందర్భంగా ఆయన ఏమన్నారంటే..

ప్రజలకు తోడుగా.. కార్యకర్తలకు అండగా

జగన్ 1.0 పాలనలో అధికారంలోకి వచ్చిన 9 నెలలు కాకమునుపే ఎప్పుడూ చూడని విధంగా కోవిడ్ పరిస్థితుల మధ్యే కాలం గడిపాం. తర్వాత రెండున్నర సంవత్సరాలు కోవిడ్ మధ్యే ఉన్నాం. ఆ టైంలో ప్రజలకు ఎలా తోడుగా ఉండాలనే తపనతో అడుగులు వేశాం. అందుకే కార్యకర్తలకు చేయదగినంత చేయలేకుపోయాయిం. ఈసారి జగన్ 2.0లో ప్రజులకు తోడుగా ఉంటూ.. కార్యకర్తలకు అండగా, వారి ఇంటికి అన్నలా ఉంటా. మార్చి నాటికి స్థానిక సంస్థలకు నాలుగేళ్ల పదవీ కాలం ముగియబోతుంది. తమ వాళ్లను పదవుల్లో కూర్చోబెట్టడానికి ప్రభుత్వంలో ఉన్నవాళ్లు ప్రయత్నిస్తారు. మన వాళ్లను భయపెట్టడానికి, లొంగదీసుకోముడానికి, ప్రలోభపెట్టడానికి ప్రయుత్నిస్తారు. ఇవన్నీ ఉన్నా మనం ధైర్యంగా ఉండాలి. ఎల్లకాలం ఇలా ఉండదు. చీకటి తర్వాత వెలుతురు రాక మానదు. రానున్న మూడు సంవత్సరాలు మన క్యారెక్టర్‌ను కాపాడుకుందాం. మన విలువలు కాపాడుకుందాం. ఆ తర్వాత రాబోయే మన ప్రభుత్వంలో అందరికీ దగ్గరుండి మేలు చేస్తాం.

ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యం ఖూనీ..

ఈ ప్రభుత్వంలో ఏ మాదిరిగా పాలన చేస్తున్నారో చూస్తున్నాం. మొన్న స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యం ఖూనీ అయింది. టీడీపీకి ఏమాత్రం సంఖ్యాబలం లేకపోయినా దాడులు చేసి భయపెట్టారు, ప్రలోభపెట్టారు. అన్యాయాలు చేసి గెలిచామంటూ గొప్పగా చెప్పుకుంటున్నారు. తిరుపతి కార్పొరేషన్‌లో 49 స్థానాలుంటే వైఎస్సార్‌సీపీ 48 గెలిచింది. టీడీపీ ఒకే ఒక్కటి గెలిచింది. ఒక్కటే గెలిచిన చోట డిప్యూటీ మేయర్ వాళ్ల మనిషి అని గొప్పగా చెప్పుకుంటున్నారు. వైఎస్సార్‌సీపీ కార్పొరేటర్లు ప్రయాణిస్తున్న బస్సును పోలీసుల ద్వారా వాళ్లే అడ్డుకుంటారు. వాళ్లే పోలీసుల ఆధ్వర్యంలో కార్పొరేటర్లను కిడ్నాప్ చేస్తారు. మళ్లీ ఎన్నికల్లో మావాడు గెలిచాడని నిస్సిగ్గుగా చెప్పుకుంటారు. ఇక ఏలూరు కార్పొరేషన్‌లో 50 డివిజన్లు ఉంటే అందులో 47 వైఎస్సార్‌సీపీకి రాగా టీడీపీకి వచ్చింది కేవలం 3 మాత్రమే. నెల్లూరు కార్పొరేషన్‌లో 54 డివిజన్లు ఉంటే 54 వైఎస్సార్‌సీపీవే. ఇక హిందూపురం మున్సిపాల్టీలో 38 డివిజన్లు ఉంటే వైఎస్సార్‌సీపీకి 29 వచ్చాయి. టీడీపీకి 6 మాత్రమే వస్తే చంద్రబాబు బావమరిది బాలకృష్ణ అక్కడ తమకు పీఠం దక్కిందని అదో ఘనకార్యంలా చెప్పుకుంటున్నారు. పాలకొండలో 20 స్థానాలకు 17 వైఎస్సార్‌సీపీవే. టీడీపీకి మూడు మాత్రమే ఉన్నాయి. అక్కడ వైఎస్సార్‌సీపీ వాళ్లను లాక్కోలేక ఎన్నిక వాయిదా వేశారు. తునిలో టీడీపీకి ఒక్కరూ లేరు. అక్కడ ఉద్రిక్త పరిస్థితుల మధ్య ఎన్నికలు వాయిదా అంటారు. పిడుగురాళ్ల మున్సిపాల్టీలో 33కు 33 వైఎస్సార్‌సీపీవే. దీంతో అక్కడ కూడా ఎన్నికలు వాయిదా అన్నారు. నూజివీడులో 32 ఉంటే 25 వైఎస్సార్‌సీపీ, ఏడు టీడీపీవి. నందిగామ మున్సిపాల్టీలో కూడా వైఎస్సార్‌సీపీదే మెజార్టీ. చివరికి గుంటూరులో కూడా 57లో 46 స్థానాలు వైఎస్సార్‌సీపీవే. అవిశ్వాసం పెట్టి మేయర్‌ను దించేస్తామని చెబుతున్నారు. ఇక ప్రజాస్వామ్యం ఎక్కడుంది? మన ప్రభుత్వం ఏర్పడిన మూడు సంవత్సరాల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. ప్రజలు ఆ ఎన్నికల్లో భారీ మెజార్టీతో వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టారు. ఆ రోజు తాడిపత్రి, దర్శి రెండు మున్సిపాల్టీలే పోయాయి. తాడిపత్రిలో 20 స్థానాలు వాళ్లకు... 18 స్థానాలు మనకు వచ్చాయి. ఆ రోజు నేను గట్టిగా తుమ్మి ఉంటే ఆ రెండూ కూడా వాళ్లకు వచ్చి ఉండేవి కావు.

ప్రజాస్వామం గెలవాలి...

ఈరోజు టీడీపీ చేస్తున్నదేమిటి? ఇదా ప్రజాస్వామ్యం? అని అందరూ ఆలోచన చేయాలి. ఇలాంటి రాజ్యం పోవాలి. ప్రజాస్వామ్యం నిలవాలి. విలువలు, వ్యక్తిత్వంతో కూడిన రాజకీయాలు అవసరం. కార్యకర్తలు ఫలానా వాడు మా నాయకుడు అని కాలర్ ఎగరేసుకుని తిరగాలి. ప్రజలు గొప్పగా చెప్పుకునేలా నాయకత్వం ఉండాలి. ఇదే వైఎస్సార్‌సీపీ సిద్ధాంతం.

### స్కాములు మినహా పాలన ఏది?

స్కాములు మినహా ఈ ప్రభుత్వంలో ఏమీ జరగడం లేదు. ముఖ్యమంత్రిగా పాలన సాగించేటప్పుడు ఆ పార్టీకి సంబంధించిన ప్రతి కార్యకర్త ఫలానా వ్యక్తి మా నాయకుడు అని కాలర్ ఎగరేసుకుని చెప్పుకునేలా ఉండాలని అనుకుంటారు. కానీ ఇవాళ పరిస్థితి చూస్తే... చంద్రబాబు, కూటమి నేతలు అధికారంలో ఉంటూ దోచుకోవడం, దోచుకున్నది పంచుకుని తినడం మాత్రమే జరుగుతోంది. రాష్ట్రంలో ఎక్కడ చూసినా మద్యం స్కామ్, ఇసుక స్కామ్. ఓ నియోజకముర్గంలో మైనింగ్ జరగాలన్నా, ఫ్యాక్టరీ నడపాలన్నా ఎమ్మెల్యేకు ఇంత ఇవ్వాలి.. ఆయన చంద్రబాబుకి ఇంత ఇవ్వాలి! ప్రతి నియోజకర్గంలోనూ యథేచ్ఛగా పేకాట క్లబ్బులు నిర్వహిస్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తారేమోనని చిన్న పిల్లలని కూడా చూడకుండా 111 సెక్షన్ కేసులు పెడుతున్నారు.

# పవన్.. కల్తీ మీ బుర్రలో జరిగింది

" కిందటి ఏడాది సెప్టెంబర్ 20 తేదీన తిరుమలడ్డూ ప్రసాదంలో వాడే నెయ్యిలో ఆవు కొవ్వు, పంది కొవ్వు కలిసిందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు చేశారు. అయితే.. నిర్ధారణ కాకుండా ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సుప్రీం కోర్టు నియమించిన సీబీఐ సిట్ రిపోర్ట్‌లో ఎక్కడా 'నిర్ధారణ' అనే విషయం ప్రస్తావించలేదు. తిరుమల పవిత్రతకు భంగం కలిగింది ఆనాడు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంపై చంద్రబాబు ఆరోపణలు చేశారు. మరి ఇప్పుడు ఇదే చంద్రబాబు ముంతాజ్ హొటల్‌కు అనుమతులు ఇచ్చారు. సనాతన ధర్మంకు విఘాతం కలిగిన ముందు ఉంటాను అని చెప్పిన పవన్ ఇప్పుడు ఎక్కడ ఉన్నారు?. ఆధ్యాత్మిక పర్యటనలో ఉన్న పవన్.. అది వ్యక్తిగతం, రాజకీయాలతో సంబంధం లేదని చెబుతున్నారు. మరి అలాంటప్పుడు ఆ పర్యటనల్లో రాజకీయ విమర్శలు ఎలా చేస్తారు?కేరళకు వెళ్లి.. తిరుమల లడ్డూ గురించి తప్పుగా మాట్లాడారు. ఇది మాపై వేస్తున్న నింద కాదు.. స్వయంగా వెంకటేశ్వర స్వామి మీద వేస్తున్న నింద. మా హయాంలో అయోధ్యకు పంపిన లక్ష లడ్డూలు కల్తీ నెయ్యితో చేసినవని పవన్ అన్నారు. లడ్డూలో కాదు.. కల్తీ మీ బుర్రలో జరిగింది. సౌరవ్ బోరా అనే ప్రస్తుత పాలక మండలి సభ్యుడు రూ. 30 లక్షలు ఖర్చు చేసి లక్ష లడ్డూలు తయారు చేయించారు. ఇప్పుడు ఆయన్ని కూడా అరెస్టు చేయించండి. పవన్ ఒకప్పుడు సూడో హిందువును, నేను బాప్టిజం తీసుకున్నా అన్నారు.. తన భార్య క్రిస్టియన్ , పిల్లలు క్రిస్టియన్ అన్నారు. ఆపై కాషాయం కట్టి సనాతన ధర్మం అంటూ ఊగిపోయారు. సనాతన ముసుగులో రాజకీయం చేసి, ప్రత్యర్థులు పార్టీలను నాశనం చేయాలని చూస్తున్నారు. ఆ ముసుగులోనే తిరుమల పవిత్రతను పవన్ దిగజార్చుతున్నారు అని భూమన మండిపడ్డారు. తిరుపతిలో ఎన్నో దారుణాలు జరుగుతున్నాయి. మీరు రావాలని హిందూ సంఘాలు పిలుస్తున్నాయి. తిరుపతిలో



జరుగుతున్న స్వామీజీ అమరణ నిరాహార దీక్ష కు మద్దతు ఇవ్వండి అని పవన్‌కు భూమన సూచించారు.అట్లాగే ఓటు హక్కు లేని వారు ఒకటో తరగతి నుండి ఇంటర్మీడియట్ చదివే విద్యార్థుల సంఖ్య 60 లక్షలుగా నమోదైంది. వీరుగాక పాఠశాలకు వెళ్లని వారు 0 నుండి 5 ఏళ్ల లోపు పిల్లలు మరో 30 లక్షలకుపైగా ఉందన్నారు. ఈ లెక్కన తెలంగాణ జనాభా 4 కోట్ల 30 లక్షలు దాటుతుంది. తెలంగాణలో ఆధార్ కార్డులున్న వారి సంఖ్య 3 కోట్ల 95 లక్షలు. కానీ కుల గణన సర్వేలో తెలంగాణ జనాభా 3 కోట్ల 70 లక్షలుగా కుదించడం పెద్ద బూటకమని విరుచుకపడ్డారు. బీసీ సామాజికవర్గంలోని వివిధ కులాలకు చెందిన జనాభాను కుల గణన పేరుతో ఉద్దేశపూర్వకంగానే తగ్గించే కుట్ర చేసినట్లు స్పష్టంగా కన్పిస్తోంది.రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మళ్లీ కుల గణన పేరుతో రీ సర్వే చేయాలి. ఆధార్ కార్డులను లింక్ చేసి ఇంటింటికీ వెళ్లి రీ సర్వే నిర్వహించాలని సూచించారు. దీంతోపాటు సర్వే పూర్తయిన వెంటనే గ్రామ పంచాయతీల్లో, వార్డుల్లో ముసాయిదా జాబితాను ప్రదర్శించి అభ్యంతరాలను స్వీకరించాలి. గ్రామ సభలు, వార్డు సభల ఆమోదంతో తుది జాబితాను ప్రకటించాలన్నారు. ఆ జాబితా మొత్తాన్ని పబ్లిక్ డొమైన్ లో ఉంచాలి. అప్పుడు మాత్రమే శాస్త్రీయ పద్దతిలో కుల గణన జరిగినట్లుగా భావిస్తామని తెలిపారు. అట్ల కాకుండా రాజకీయ ప్రయోజనాల కోసం, ప్రచారం కోసం తూతూ మంత్రంగా సర్వే చేయడం ఏ మాత్రం ఉపయోగం ఉండదన్నారు. ఇప్పటికైనా చేసిన తప్పులను సరిదిద్దుకోని, ముస్లింలను బీసీ జాబితాలో చేర్చినా, బీసీ సామాజిక కులాల జనాభాను తగ్గించాలని చూస్తే ఊరుకునే ప్రసక్తే లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని భారతీయ జనతా పార్టీ పక్షాన హెచ్చరిస్తున్నామన్నారు. కుల గణన విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రుల మధ్యే ఏకాభిప్రాయం కొరవడింది. బీసీ జాబితాలో ముస్లింలను చేర్చడాన్ని సొంత పార్టీ వాళ్లే తప్పు పడుతుంటే చేసిన తప్పును సరిదిద్దుకోకుండా కేంద్రంపై నిందలు మోపి తప్పించుకోవాలకోవడం సిగ్గు చేటు అన్నారు సీఎం రేవంత్‌రెడ్డిపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ జాబితాలో ముస్లింలను చేర్పిస్తే ఆమోదించే ప్రసక్తే లేదని చెప్పారు. మతపరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని స్పష్టం చేశారు. ఈ విషయం తెలిసి కూడా కేంద్ర ప్రభుత్వంపై నెట్టాలనుకోవడం రేవంత్ ప్రభుత్వ మూర?త్వమని విమర్శించారు. బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలనే చిత్తశుద్ధి రేవంత్ ప్రభుత్వానికి లేదని తేటతెల్లమైందన్నారు.

# అమెరికాలో ప్రధాని మోదీకి ప్రవాస భారతీయుల ఘన స్వాగతం

యూఎస్ మిలిటరీతో పాటు ప్రభుత్వ అధికారులు ఘన స్వాగతం పలికారు. వాషింగ్టన్ డీసీ చేరుకున్న ప్రధాని కోసం ప్రవాస భారతీయులు గడ్డకట్టే చలిలో కూడా వెల్‌కమ్ టు అమెరికా అంటూ ప్ల కార్డులు చేతబట్టి ఘనంగా ఆహ్వానించారు. బ్లెయిర్ హౌస్ చేరుకున్న మోదీ.. భారతీయులను కలిసి, వారితో కరచాలనం చేస్తూ ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ వారికి కృతజ్ఞతలు తెలుపుతూ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ప్రత్యేకంగా పోస్టు పెట్టారు. "కొద్దిసేపటి క్రితం వాషింగ్టన్ డీసీలో అడుగుపెట్టాను. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మీటింగ్ కోసం ఆత్రుతగా ఎదురుచూస్తున్నాను. ఇండియా-యూఎస్ సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని నిర్మించడం మా లక్ష్యం. ఇరు దేశాల ప్రజల ప్రయోజనం కోసం, మెరుగైన భవిష్యత్తు కోసం అమెరికా, భారత్ ఎప్పుడూ కలిసి పనిచేస్తూనే ఉంటాయి" అని మోదీ ట్వీట్ చేశారు. ఇక ఈ రెండు రోజుల పర్యటనలో భాగంగా మోదీ... అమెరికా అధ్యక్షుడితో పాటు కాంగ్రెస్ చట్టసభ సభ్యులు, పలువురు ప్రముఖులతో సమావేశం అవుతారని సమాచారం. కాగా, ఈ పర్యటనకు ముందు ప్రధాని ఫ్రాన్స్ లో రెండు రోజుల పాటు పర్యటించిన విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోదీ తన విదేశీ పర్యటనలో భాగంగా అమెరికా చేరుకున్నారు. ఆయనకు విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. ఈ పర్యటనలో ప్రధాని మోదీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించనున్నారు. జనవరి 20న ట్రంప్ ప్రమాణ స్వీకారం తర్వాత అమెరికాను సందర్శించిన కొద్దిమంది ప్రపంచ నేతలలో ప్రధాని మోదీ కూడా ఉన్నారు.ప్రధాని మోదీ, ట్రంప్ మధ్య జరిగే సమావేశంలో అనేక ద్వైపాక్షిక అంశాలును చర్చించే అవకాశం ఉంది. ట్రంప్ అధికారం చేపట్టిన తర్వాత వివిధ దేశాల నుండి దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాలు విధిస్తామని హెచ్చరిస్తున్న సమయంలో ప్రధాని మోదీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.'కొద్దిసేపటి క్రితమే వాషింగ్టన్ డీసీ చేరుకున్నాను. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలిసేందుకు,భారత్-యుఎస్ఎ సమగ్ర ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఎదురుచూస్తున్నాను. ఇరు దేశాల ప్రజల ప్రయోజనం కోసం, అత్యుత్తమ భవిష్యత్తు కోసం కలిసి పనిచేయనున్నాం' అని ప్రధాని మోదీ ట్విట్టర్‌లో పేర్కొన్నారు.అమెరికా చేరుకున్న ప్రధాని మోదీ అమెరికా జాతీయ నిఘా డైరెక్టర్ తులసి గబ్బర్డ్‌ను కలుసుకున్నారు. అలాగే బ్లెయిర్ హౌస్ చేరుకున్న ప్రధాని ప్రవాస భారతీయులను కలుసుకున్నారు. ప్రధాని ఫిబ్రవరి 12-13 తేదీలలో అమెరికా పర్యటించనున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశం కానున్నారుప్రధానిని స్వాగతించడానికి వాషింగ్టన్ డీసీకి తరలివచ్చిన ప్రవాస భారతీయులు ఆయనను చూడగానే 'వందేమాతరం','భారత్ మాతా కీ జై' నినాదాలు చేశారు.

# రుణం కట్టలేదని ఇంత దారుణమా

కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా స్పందించి.. బ్యాంకు అధికారుల తీరును ఖండించారు. అలాగే రుణం కట్టలేదని.. ఇంత దారుణమా అని ప్రశ్నించారు. ఈ ఘటనపై ఆయన ట్వీట్లో ఇలా రాసుకొచ్చారు. నాటి కాంగ్రెస్ పాలనలో అన్నదాతలు అప్పు కట్టలేదని .. ఆడబిడ్డల పుస్తెలు లాక్కెళ్ల దుస్థితి.. రైతుల ఇళ్ల దర్వాజాలు తీసుకెళ్లే పరిస్థితి.. కరెంటు మోటర్లు, స్టార్టర్లు తీసుకెళ్లే దైన్యస్థితి ఉండేది. ప్రస్తుతం స్వరాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. మళ్లీ ఆనాటి దృశ్యాలు కళ్ల ముందుకు తెచ్చిందని కేటీఆర్ రాసుకొచ్చారు. కష్టాల్లో ఉన్న పాడి రైతు లోని కట్టలేదని.. ఏకంగా ఇంటికి ఉన్న గేటును ఎత్తుకెళతారా అని ప్రశ్నించారు.మరి రైతులందరికీ 2 లక్షల రుణమాఫీ చేస్తామని.. మాట తప్పిన ముఖ్యమంత్రి పై చర్య తీసుకునే ధైర్యముందా అన్నారు. రుణము తీర్చలేదని రైతుపై చూపిన ప్రతాపాన్ని.. రుణమాఫీ చేయని సీఎం రేవంత్ పై చూపించగలరా ? పేద రైతులకు ఒక న్యాయం.. పదవిలో ఉన్న వారికి మరో న్యాయమా అని ప్రశ్నించారు. అలాగే ఇది గుర్తుపెట్టుకోండి.. తెలంగాణ రైతులు అంతా గమనిస్తున్నారు. వారు ఇలాంటి ఘోరాలను చూస్తూ ఊరుకోరు.. కాంగ్రెస్ నేతల్ని ఇంటి గేటు కూడా తొక్కనియ్యరు అని రాసుకొచ్చారు. ఇదిలా ఉంటే.. ప్రేమలత అనే పాడిరైతు బర్రెల కోసం లోన్ తీసుకుంది. అయితే ఆర్థిక పరిస్థితుల కారణంగా.. లోన్ డబ్బులు పూర్తిగా చెల్లించలేక పోయింది. దీంతో డీసీసీ బ్యాంకు సిబ్బంది.. పాడిరైతు ప్రేమలత ఇంటి గేటును తొలగించి వెంట తీసుకెళ్లారు. ఈ ఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

కులగణన సర్వేలో తప్పులు దొర్లాయని విపక్షాల నుంచి విమర్శలు వస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.రాష్ట్ర వ్యాప్తంగా రీ సర్వే చేపట్టనున్నట్లుగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి వెల్లడించారు. ఈ మేరకు ఫిబ్రవరి 16 నుంచి 28 వరకు కులగణన రీ సర్వే కొనసాగుతోందని అన్నారు. సర్వేలో గతంలో పాల్గొనని వారి కోసమే ఈ వెసులుబాటు కల్పించామని తెలిపారు. అయితే, సమగ్ర సర్వే చేపట్టిన సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా 96.9 శాతం ప్రజలు సర్వేలో పాల్గొన్నారు. ఇంకా సర్వేలో పాల్గొనని వారు 3.1 శాతం మేర మిగిలి ఉన్నారు.ఈ క్రమంలోనే కులగణన రీసర్వే ప్రకటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ట్విట్టర్ వేదికగా సెటైరికల్ ట్వీట్ చేశారు. కాంగ్రెస్ సర్కారు చేసిన కులగణన సర్వే తప్పుల తడక అని రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు ఒప్పుకోవడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. అయితే, బీసీల జనాభాను తగ్గించి వెనకబడిన వర్గాల ప్రజలను తీవ్ర మానసిక వేదనకు గురిచేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని బీసీలందరికీ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అసమగ్రంగా చేసిన సర్వేపై బీఆర్ఎస్ తో పాటు.. బీసీ సంఘాలు ముక్త కంఠంతో అభ్యంతరం వ్యక్తం చేసినా వినకుండా.. కాంగ్రెస్ ప్రభుత్వం అసంపూర్తి లెక్కల ఆధారంగా అసెంబ్లీలో తీర్మానం చేయడం కూడా ముమ్మాటికీ తప్పేనని అంగీకరించాలని అన్నారు.రెండోసారి సర్వేను అయినా సమగ్రంగా చేయడంతో పాటు.. బీసీలకు చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని పేర్కొన్నారు. కేవలం తూతూమంత్రంగా తీర్మానం చేసి.. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని కేంద్రం పరిధిలోకి నెట్టి చేతులు దులుపుకుందామంటే మాత్రం బీఆర్ఎస్ తో పాటు.. బీసీ సంఘాలు ఎట్టిపరిస్థితుల్లో అంగీకరించే ప్రసక్తే లేదని అన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన మాటను సంపూర్ణంగా నిలబెట్టుకునే వరకు కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలోని బీసీలు ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరనే విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు పెట్టుకుంటే మందని కేటీఆర్ ట్వీట్ చేశారు.జనగామ జిల్లా కొడకండ్ల మండలం ఏడునూతల గ్రామంలో గేదెల కోసం తీసుకున్న లోన్ కట్టలేదని బ్యాంకు అధికారులు ఇంటి గేటు పీక్కెళ్లిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణం కట్టలేదని.. ఇంత దారుణమా అని మండిపడ్డారు. నాటి కాంగ్రెస్ పాలనలో.. అన్నదాతలు అప్పు కట్టలేదని.. ఆడబిడ్డల పుస్తెలు లాక్కెళ్లే దుస్థితి.. రైతుల ఇళ్ల దర్వాజాలు తీసుకెళ్లే పరిస్థితి.. కరెంట్ మోటర్లు, స్టార్టర్లు తీసుకెళ్లే దైన్యస్థితి ఉండేదని గుర్తుచేశారు. స్వరాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.. మళ్లీ ఆనాటి దృశ్యాలు కళ్లముందుకు తెచ్చిందని అన్నారు.కష్టాల్లో ఉన్న పాడి రైతు లోన్ కట్టలేదని.. ఏకంగా ఇంటికి ఉన్న గేటును ఎత్తుకెళతారా అని కేటీఆర్ మండిపడ్డారు. మరి రైతులందరికీ 2 లక్షల రుణమాఫీ చేస్తానని..మాటతప్పిన ముఖ్యమంత్రిపై చర్య తీసుకునే ధైర్యముందా అని బ్యాంకు అధికారులను నిలదీశారు. రుణం తీర్చలేదని రైతుపై చూపిన ప్రతాపాన్ని.. రుణమాఫీ చేయని రేవంత్ పై చూపించగలరా అని ప్రశ్నించారు. పేద రైతుకు ఒక న్యాయం.. పదవిలో ఉన్న వారికి మరో న్యాయమా అని అడిగారు.రైతులు అంతా గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు. ఇలాంటి ఘోరాలను చూస్తూ ఊరుకోరని.. గుర్తుపెట్టుకోండి.. కాంగ్రెస్ నేతల్ని ఇంటి గేటు కూడా తొక్కనియ్యరని చెప్పారు.

## రాష్ట్రంలో లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోంది

పోలీసుల సహకారంతో విజయవాడ పోలీసులు అరెస్ట్ చేశారు.ఆయనను స్థానిక ప్రభుత్వ అనుమతులు అనంతరం నేరుగా విజయవాడ కు తరలిస్తున్న సంగతి తెలిసిందే. అయితే వల్లభనేని వంశీ అరెస్ట్ పై దేవినేని అవిశ్వేష్ మండిపడ్డారు. వల్లభనేని వంశీ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని.. వంశీ పై అక్రమ కేసులు పెట్టి అరెస్టు చేశారని ఆరోపించారు. అలాగే రాష్ట్రంలో లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని విమర్శించారు. మళ్ళీ తిరిగి వైసీపీ ప్రభుత్వం వస్తుందని.. నేడు తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా దేవినేని అవినాష్ చెప్పుకొచ్చారు.2023 ఫిబ్రవరి 20న గన్నవరం టీడీపీ ఆఫీస్‌పై దాడి జరిగింది. ఈ కేసులో వంశీ ఏ71 గా ఉన్నాడు. దీంతో ఆయన కోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ వేయగా.. తుది తీర్పు ఈ నెల 20న వెలువడనుంది. కాగా ఈ కేసులో ఆయన్ను అరెస్ట్ చేయాలంటే.. ఈ నెల 20 వరకు వేచి ఉండాల్సిన అవసరం ఉండగా.. మరో కేసులో వంశీని అరెస్ట్ చేసినట్లు తెలుస్తుంది. కాగా వంశీ గన్నవరం టీడీపీ కార్యాలయం దాడి చేసిన వారిలో ఓ వ్యక్తిని కిడ్నాప్ చేసి.. అతన్ని బెదిరించి.. కోర్టులో ఒప్పుకునేలా చేశారని సత్య వర్ధన్ అనే వ్యక్తి పోలీసులను ఆశ్రయించాడు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు మాజీ ఎమ్మెల్యే వంశీని ఈ రోజు అరెస్ట్ చేసినట్లు తెలుస్తుంది.

# ఉక్రెయిన్‌పై పుతిన్‌తో మాట్లాడా



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీలతో ఫోన్‌లో విడివిడిగా సుదీర్ఘంగా మంతనాలు జరిపినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మంగళవారం ప్రకటించారు. మంగళవారం ఉదయం పుతిన్‌తో ట్రంప్ సుదీర్ఘంగా దాదాపు 90 నిమిషాలపాటు ఫోన్‌లో మంతనాలు జరిపినట్లు అమెరికా అధికార వర్గాలు వెల్లడించాయి. అయితే ఏఏ అంశాలు ప్రస్తావనకు వచ్చాయనే వివరాలను వాళ్లు బయటపెట్టలేదు. కానీ ట్రంప్ మాత్రం తన సొంత సామాజిక మాధ్యమం 'ట్రూత్ సోషల్'లో మంతనాల వివరాలను పంచుకున్నారు. " ఇకనైనా లక్షలాది మంది ప్రాణాలు కోల్పోకుండా యుద్ధం ముగిసిపోవాలని ఇరువురం కోరుకున్నాం. ఉక్రెయిన్ అంశంతోపాటు పశ్చిమాసియాలో అనిశ్చితి, ఇంధన రంగం, కృత్రిమ మేధ, అంతర్జాతీయంగా డాలర్ ఆధిపత్యం.. ఇలా కీలకమైన అంశాలపై పుతిన్‌తో సుదీర్ఘంగా మాట్లాడా. కలిసి పనిచేయాలని మేమిద్దం నిర్ణయించుకున్నాం. ఎంతో ఫలవంతమైన చర్చలు జరిపాం. మా స్నేహానికి గుర్తుగా త్వరలో నేను రష్యాలో పర్యటిస్తా. పుతిన్ సైతం అమెరికా పర్యటనకు వస్తారు. ఇందుకు పుతిన్ కూడా అంగీకరించారు. ఉక్రెయిన్ యుద్ధాన్ని తక్షణం ముగింపు పలికే లక్ష్యంతో అమెరికా, రష్యా తరఫున మధ్యవర్తిత్వ బృందాలు వెంటనే చర్చలు జరిపాలని మేమిద్దరం నిర్ణయించుకున్నాం. పుతిన్‌తో చర్చల సారాంశాన్ని తెలిపేందుకు తర్వాత నేను ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి ఫోన్ చేశా. పుతిన్ కూడా జెలెన్‌స్కీకి ఫోన్ చేస్తారేమో" అని బుధవారం ట్రూత్‌సోషల్‌లో ట్రంప్ ఒక పోస్ట్‌చేశారు. తమ అధ్యక్షుడితో ట్రంప్ దాదాపు గంటపాటు ఫోన్‌లో మంతనాలు జరిపారని ఉక్రెయిన్ అధ్యక్ష కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది.

# నాకు మరణశిక్ష పడేలా ఉంది

జూకర్‌బర్గ్ పై విధంగా మాట్లాడారు.ఆ పాడ్‌కాస్ట్‌లో జూకర్ బర్గ్ పాకిస్తాన్ చట్టాలపై ఆందోళన వ్యక్తం చేశారు. పాకిస్తాన్‌లో ఫేస్‌బుక్ చట్టపరమైన ఇబ్బందుల్ని ఎదుర్కొంటుంది. ఓ నెటిజన్ దైవదూషణకు సంబంధించిన పోస్టులను ఫేస్‌బుక్‌లో షేర్ చేశాడు. ఆ పోస్టు పెట్టినందుకు నాపై పలువురు కోర్టును ఆశ్రయించారు. నాకు మరణశిక్ష విధించాలని కోరారు. ప్రస్తుతం, ఈ కేసులపై విచారణ కొనసాగుతోంది.ఆ కేసు విచారణపై జూకర్ బర్గ్ ప్రస్తావించారు. స్థానిక నిబంధనలు, సాంస్కృతిక విలువల విషయంలో మెటా నిబద్ధతతో ఉంది. ఉదాహరణకు, పాకిస్తాన్‌కు చెందిన ఓ యూజర్ దైవాన్ని దూషిస్తూ పోస్టులు పెట్టారు. అలా పోస్టులు పెట్టడంపై పలువురు నాపై దావా వేశారు. క్రిమినల్ ప్రొసీడింగ్స్ కొనసాగుతున్నాయి. ఇది ఎక్కడికి వెళుతుందో నాకు తెలియదు. ఎందుకంటే నేను పాకిస్తాన్‌కు వెళ్లాలని అనుకోవడంలేదు. కాబట్టి నేను దాని గురించి ఆందోళన చెందడం లేదు' అని జుకర్‌బర్గ్ స్పష్టం చేశారు.

# జేఈఈ టాపర్ మనోజ్ఞను అభినందించిన మంత్రి నారా లోకేశ్

ఎటువంటి దగ్గర దారులు ఉండవని ఏపీ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. జేఈఈ (మెయిన్స్)- 2025లో నూటికి నూరుశాతం మార్కులు సాధించిన గుత్తికొండ మనోజ్ఞను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ... రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచావు, మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఏ అవసరం ఉన్నా ఒక్క మెసేజ్ పెట్టు అన్నగా అండగా ఉంటానని ఫోన్ నెంబర్ ఇచ్చారు. ప్రతి బిడ్డ విజయంలో తల్లిపాత్ర ఏంటో తనకు తెలుసు అంటూ ఆమె తల్లిని కూడా లోకేశ్ సత్కరించారు. మెకానికల్ ఇంజనీరింగ్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న మనోజ్ఞ తండ్రితో కరికులం ప్రక్షాళనపై చర్చించారు. ఇండస్ట్రీకి అవసరమైన కరికులం ఉండాలనేది తన ఆలోచన, జాబ్ రెడీ యూత్ ని తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి చెప్పారు. ఉద్యోగాలు కల్పించడమే కాకుండా ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి యువతను ప్రోత్సహించాలనేది తన ధ్యేయమని అన్నారు. కేజీ టు పీజీ విద్యలో చేస్తున్న మార్పుల గురించి వివరించారు. నాలుగేళ్ల ఇంజనీరింగ్ చదివి సాధించలేని ఉద్యోగం... నాలుగు నెలలు అమీర్ పేట లో కోర్స్ చేసి ఎలా సాధిస్తున్నారనేది నా ప్రశ్న. విద్యార్థి కాలేజీ నుంచి బయటకు రాగానే ఉద్యోగం సాధించేలా తయారు కావాలన్నది తన ఆకాంక్షగా మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# ఓబీసీల కలను నిజం చేస్తాం..

ఈ నెల 16 నుంచి 28 వరకు ఈ సర్వే నిర్వహించనున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలు, రిజర్వేషన్లకు సంకులగణన సర్వే రాష్ట్రాలన్నింటికీ మార్గదర్శకంగా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కొంత మంది సర్వేలో పాల్గొనకుండా తమ సమాచారాన్ని ఇవ్వకపోవడంతో ఫిబ్రవరి 28 వరకు గడువు పొడిగించినట్లు చెప్పారు.భారాస నేతలు చెబుతున్నట్లు ఇది రీసర్వే కాదని పొన్నం స్పష్టం చేశారు. సర్వేలో పాల్గొనని భారాస నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యం మీద విశ్వాసం ఉంటే భారాస.అగ్ర నేతలు సర్వేలో పాల్గొని తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. కరీంనగర్లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు."భాజపా వ్యాపారులస్తుల అనుకూల పార్టీ. కులగణన, బీసీ, ఎస్సీ వర్గీకరణ ఆ పార్టీకి ఇష్టం లేదు. ప్రజల అకాంక్షలకి అనుగుణంగా తెలంగాణలోనూ రిజర్వేషన్లు అమలు చేయాలి. సర్వే పూర్తయిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి. సామాజిక మార్పు కలిగించే నిర్ణయం ఇది. రాజకీయ విమర్శల కొసమే భాజపా నేతలు బీసీలు, ముస్లింలపై విమర్శలు చేస్తున్నారు. ముస్లిం కమ్యూనిటీలోని పేద ముస్లింలు బీసీలోనే కొనసాగుతున్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంపై ప్రత్యేకంగా సమావేశం నిర్వహిస్తాం. బలహీన వర్గాలపై చిత్తశుద్ధి ఉంటే శాసనసభలో బిల్లును అడ్డుకొవద్దు" అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.బంధించి సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమావేశం జరిగింది. ఈ భేటీలో తీసుకున్న నిర్ణయాలను.. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, సీఎస్ శాంతికుమారి, పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియాతో కలిసి భట్టి మీడియాకు వెల్లడించారు.

బిల్లుకు పూర్తి చట్టబద్ధత కోసం చర్యలు

'రాష్ట్రంలోని బీసీలు, ఓబీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగ, తదితర రంగాల్లో 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు మార్చి మొదటి వారంలో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా..దశాబ్దాల ఓబీసీల కలను నిజం చేసే దిశలో ఓబీసీల రిజర్వేషన్ బిల్లు ఆమోదింపజేసి పార్లమెంట్‌కు పంపిస్తాం. ఆ తర్వాత కలసి వచ్చే రాజకీయ పార్టీలతో సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీకి ప్రతినిధి బృందం వెళుతుంది. ప్రధానితో పాటు కేంద్ర ప్రభుత్వ పెద్దలను, అన్ని పార్టీల నేతలు, ఎంపీలను కలిసి ఈ బిల్లుకు పూర్తి చట్టబద్ధత కల్పించేందుకు చర్యలు చేపడతాం. పార్లమెంట్‌లో ఓబీసీల రిజర్వేషన్ బిల్లు పాస్ చేయించేందుకు దేశవ్యాప్తంగా రాజకీయ పార్టీలను, శక్తులను ఏకం చేస్తాం..' అని డిప్యూటీ సీఎం చెప్పారు.

మూడు పద్ధతుల్లో వివరాల నమోదు

'ఇటీవల నిర్వహించిన కులగణన సర్వేలో 3.1 శాతం మంది పాల్గొనలేదు. అలాంటి వారు ఈ నెల 16 నుంచి 28వ తేదీ వరకు తమ వివరాలు, సమాచారం నమోదు చేసుకోవచ్చు. మూడు పద్ధతుల్లో అంటే.. టోల్ ఫ్రీ నంబర్ (ఇంకా ప్రకటించలేదు)కు ఫోన్ చేసి, మండల కార్యాలయాల్లో ప్రజాపాలన అధికారుల వద్ద, ఆన్‌లైన్‌లో కుటుంబ వివరాల నమోదుకు అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్‌చేసి కోరితే అధికారులు వారి ఇంటికి వెళ్లి అన్ని వివరాలు నమోదు చేసుకుంటారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి వంటి వారు గతంలో ఉద్దేశపూర్వకంగా సమాచారం ఇవ్వలేదు. మరికొందరు అందుబాటులో లేకుండా పోయారు అలాంటి వారందరి కోసం మరోసారి అవకాశం కల్పిస్తున్నాం..' అని భట్టి వివరించారు.

# భారాస అగ్ర నేతలు సర్వేలో పాల్గొని చిత్తశుద్ధి నిరూపించుకోవాలి

కులగణన సర్వే రాష్ట్రాలన్నింటికీ మార్గదర్శకంగా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కొంత మంది సర్వేలో పాల్గొనకుండా తమ సమాచారాన్ని ఇవ్వకపోవడంతో ఫిబ్రవరి 28 వరకు గడువు పొడిగించినట్లు చెప్పారు.భారాస నేతలు చెబుతున్నట్లు ఇది రీసర్వే కాదని పొన్నం స్పష్టం చేశారు. సర్వేలో పాల్గొనని భారాస నేతలు అనవసర ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యం మీద విశ్వాసం ఉంటే భారాస.అగ్ర నేతలు సర్వేలో పాల్గొని తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. కరీంనగర్లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు."భాజపా వ్యాపారులస్తుల అనుకూల పార్టీ. కులగణన, బీసీ, ఎస్సీ వర్గీకరణ ఆ పార్టీకి ఇష్టం లేదు. ప్రజల అకాంక్షలకి అనుగుణంగా తెలంగాణలోనూ రిజర్వేషన్లు అమలు చేయాలి. సర్వే పూర్తయిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి. సామాజిక మార్పు కలిగించే నిర్ణయం ఇది. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంపై ప్రత్యేకంగా సమావేశం నిర్వహిస్తాం. బలహీన వర్గాలపై చిత్తశుద్ధి ఉంటే శాసనసభలో బిల్లును అడ్డుకొవద్దు" అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

# కర్నూలు జిల్లాకు సంజీవయ్య పేరు పెట్టాలి

స్మృతివనం నిర్మాణం కోసం రూ. 2 కోట్లు కేటాయించారని... అయితే ఇంతవరకు ఎలాంటి పురోగతి లేదని తెలంగాణ కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు అన్నారు. అంబేద్కర్ తర్వాత ప్రజల పక్షాన నిలిచిన గొప్ప నేత సంజీవయ్య అని... ఆయనకు మరింత గౌరవాన్ని ఇవ్వాల్సిన అవసరం ఉందని చెప్పారు. కర్నూలు జిల్లాకు సంజీవయ్య పేరు పెట్టాలని డిమాండ్ చేశారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్ష నేతలపై కేసులు బనాయిస్తూ... అధికార పార్టీకి చెందిన నేతలపై చేసిన ఫిర్యాదులను మాత్రం పట్టించుకోవడం లేదని వీహెచ్ మండిపడ్డారు. తమ నేత రాహుల్ గాంధీపై దేశ రక్షణకు సంబంధించిన అనుచిత వ్యాఖ్యల కేసును నమోదు చేసి, సమన్లు జారీ చేసిందని చెప్పారు. ఇదే సమయంలో రాజ్యాంగాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అవమానించారని, దేశ స్వాతంత్ర్యాన్ని ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్

# వల వేశారంటే.. రూ.లక్షలు, రూ.కోట్లు ఖతమే..!



ఒకనాడు.. దారి కాచి దోపిడీ చేసేవాళ్లు. దండయాత్రలు చేసి కొల్లగొట్టేవాళ్లు. ఇళ్లల్లో పడి దోచుకెళ్లే వాళ్లు. తరువాత.. ట్రెండ్‌కు తగ్గట్టుగా డెబిట్‌కార్డులు, క్రెడిట్ కార్డులు, ఏటీఎంలు.. లేటెస్ట్‌గా యూపీఐలతో మోసం చేయడం మొదలుపెట్టారు. ఇప్పుడైతే.. మరీ అడ్వాన్స్‌డ్‌గా ఉన్నారు. పీకమీద కత్తిపెట్టరు. ఆయుధాలతో బెదిరించరు. మీ ఇంటికి రారు.. నగానట్రా దోచుకెళ్లరు. జస్ట్.. ముచ్చెమటలు పట్టించి కోట్లు కొట్టేస్తారు. ఎదుటి వాళ్లను ఉన్నచోటే ఉంచి.. వాళ్ల అకౌంట్లలోని డబ్బులు మొత్తం ఖాళీ చేస్తారు. దానికంటే ముందు డిజిటల్ అరెస్ట్ చేస్తారు. ఈమధ్య బాగా పాప్యులర్ అయిన క్రైమ్.. ఈ 'డిజిటల్ అరెస్ట్'. ఒక్కో డిజిటల్ అరెస్ట్‌ది ఒక్కో స్టోరీ. వింటే.. ఔరా అనాల్సిందే. అలా ఉంటాయవి. ఇంతకీ, ఎలా చేస్తారీ డిజిటల్ అరెస్ట్..?భయం. భయమే నేరగాళ్ల పెట్టుబడి. అది కూడా ఎలాంటి భయం చూపిస్తారో తెలుసా. ఎమోషన్స్‌తో ముడిపెట్టి భయపెడతారు. ఓ రియల్ ఇన్సిడెంట్ చెబుతా వినండి. ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో ప్రభుత్వ టీచర్‌గా పనిచేస్తున్న మాల్తీ వర్మ అనే మహిళకు ఓ వీడియో కాల్ వచ్చింది. 'మీ కూతురు వ్యభిచారం చేస్తూ పట్టుబడింది.. ప్రస్తుతం జైల్లో ఉంది' అంటూ కాల్ చేశారు. కన్నకూతురుపై ఎంత నమ్మకం ఉన్నా సరే.. ఆ క్షణంలో ఆలోచన కోల్పోతారనుకుంటా. 'ఏమో చేయని తప్పుకు ఇలా ఇరికిస్తున్నారేమో.. అక్రమంగా కేసులు పెడుతున్నారేమో.. అందుకే జైల్లో పెట్టారేమో' అని క్షణకాలంలోనే ఇన్ని ప్రశ్నలూ వెంటాడుతుంటాయి. పైగా ఒక తల్లికి ఇంతకంటే షాకింగ్ న్యూస్ మరొకటేం ఉంటుంది. వాట్సాప్‌లో వీడియో కాల్ చేసి.. తన కూతురు గురించి కాలేజ్ వివరాలు, ఉంటున్న ఏరియా, ఆధార్ డిటైల్స్ చెప్పి భయపెడుతుంటే తల్లడిల్లిపోయింది ఆ తల్లి. 'వెంటనే లక్ష రూపాయలు ట్రాన్స్‌ఫర్ చేస్తావా.. లేకపోతే మీ కూతురు, మీ కుటుంబం పరువును బజారుకీడ్చమంటావా' అని బెదిరించారు. కనీసం ఆలోచించుకునే సమయం కూడా ఇవ్వలేదు. 'వెంటనే కావాలి, లక్ష రూపాయలు ట్రాన్స్‌ఫర్ చేయాలి, లేదంటే వీడియో సోషల్‌మీడియాలో పెడతాం' అంటూ వెంటాడారు. ఆ భయానికి ఆ తల్లి గుండె పగిలింది. గుండెపోటుతో కుప్పకూలిపోయింది. ఈ మొత్తం ఎపిసోడ్‌లో జరిగింది డిజిటల్ అరెస్టే. కనీసం ఆలోచించుకునే సమయం ఇవ్వరు. ఎమోషన్స్‌తో ఆడుకుంటారు. ఫోన్‌లోనే భయపెడతారు. కాల్ కట్ చేయడం కాదు కదా, పక్కకు వెళ్లేంత ఛాన్స్ కూడా ఇవ్వరు. డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయించుకునేంత వరకు కాల్ లేదా వీడియో కాల్‌లో అలా బంధించి ఉంచుతారు. ఈ డిజిటల్ అరెస్టులు ఎంతో కాలంగా జరుగుతున్నప్పటికీ.. ఆగ్రాలో ఓ తల్లి గుండె ఆగడంతో మరింత సెన్సేషనల్‌గా మారింది. అందుకే, సాక్షాత్తు ప్రధాని మోదీనే ఈ డిజిటల్ అరెస్టుల గురించి మాట్లాడారు. మన్ కీ బాత్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించి మరీ దేశ ప్రజలను అలర్ట్ చేశారు. ఎందుకంటే.. అలాంటి కాల్స్‌ని అంత ఈజీగా అరికట్టలేమని ప్రధానికి కూడా తెలుసు. సో, ముందుగా చేయాల్సింది ప్రజల్లో అవగాహన తీసుకురావడమే. సైబర్ నేరగాళ్ల ఆటకట్టించాలంటే ముందుగా ప్రజలను అలర్ట్ చేయాలి. అదే పనిచేశారు ప్రధాని మోదీ.మరో రియల్ స్టోరీ చూద్దాం. దీన్ని డిజిటల్ అరెస్ట్ అని మాత్రమే కాదు సెల్ఫ్ కస్టడీ అని కూడా అనాలేమో. అంటే.. ఎవరో వచ్చి తాళ్లతో కుర్చీకి కట్టేయక్కర్లేదు. వాళ్లకు వాళ్లే బంధీ అయిపోవడం అన్నమాట. ఇంట్లోనే ఉంటారు.. కానీ భయంభయంగా ఉంటారు. ఎవరితోనూ మాట్లాడరు. అడుగు బయటపెట్టరు. నాలుగు గోడల మధ్యే నలిగిపోతుంటారు. జస్ట్.. వచ్చిన కాల్స్‌ను లిఫ్ట్ చేయడం తప్ప మరేదీ చేయలేదు. ఆ ఫోన్ కాల్‌లో ఎదుటివాళ్లు ఏం చెబితే అది చేస్తుంటారు. అలాక్కూడా జరుగుతుందా అంటే.. జరిగింది కాబట్టే చెబుతున్నాం. వాకాటి నారాయణ తెలుసుగా. ఏపీ బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు. ఏకంగా ఆరు రోజుల పాటు వాకాటిని సెల్ఫ్ కస్టడీ చేశారు. అంతకంటే ముందు డిజిటల్ అరెస్ట్ చేశారు. 'మీరు థాయ్‌లాండ్‌కు పంపించిన ఓ ప్యాకెట్‌లో డ్రగ్స్ ఉన్నాయ్' అని మొదలుపెట్టారు. డ్రగ్స్ మాత్రమే కాదు ఫారెన్స్ కరెన్సీ కూడా ఉన్నాయంటూ చెప్పుకొచ్చారు. అలాంటిదేం లేదని సమాధానం ఇస్తున్నా సరే.. ఓ నెంబర్ చదివి వినిపించి 'ఇది మీ ఆధార్ నెంబరే కదా' అన్నారు. అది వాకాటి ఆధార్ నెంబరే. థాయ్‌లాండ్‌కు ఎలాంటి పార్సిల్ పంపలేదని వాకాటి నారాయణకు కూడా తెలుసు. కాకపోతే.. ఎక్కడో అనుమానం. ఆధార్ నెంబర్ చెప్పారు కాబట్టి.. తన ఆధార్‌తో ఇంకెవరైనా ఈ పనిచేసి ఉండొచ్చన్న అనుమానం. అందులోనూ.. ఫోన్ చేసిన వాళ్లు ఎలాంటి సలహా ఇచ్చారో తెలుసా.. వెంటనే ముంబై సైబర్ క్రైమ్‌కు కంప్లైంట్ ఇవ్వాలని సూచించారు. ముంబై నుంచే సైబర్ క్రైమ్ ఆఫీసర్లు కాంటాక్ట్‌లోకి వస్తారు.. అప్పటి వరకు ఇంటి నుంచి బయటకు వెళ్లొద్దని దబాయించారు. తాము ఫలానా అధికారిని అంటూ ఒక్కోసారి ఒక్కో వ్యక్తి వీడియో కాల్ చేసి.. డిటైల్స్ తీసుకోవడం, కేసులు బుక్ అవుతాయని చెప్పడం చేశారు. పైగా వాకాటిపై అప్పటికే సీబీఐ కేసులు ఉన్నాయి. కొన్ని బ్యాంక్ అకౌంట్లు ఫ్రీజ్ అయ్యాయి. ఆ ఫ్రీజ్ అయిన బ్యాంక్ అకౌంట్ల నెంబర్లనే వీళ్లూ చెప్పడం మొదలుపెట్టారు. సో, ఎక్కడో అనుమానం ఉన్నా.. ఎదుటి వాళ్లు తన డిటైల్స్ అన్నీ చెప్పేస్తుండడంతో ఆరు రోజుల పాటు ఏమీ చేయలేకపోయారు. ఓ ఫైన్ డే.. '15 కోట్లు ఇస్తే ఈ కేసు లేకుండా చేస్తాం' అన్నారు. అప్పుడు అనుమానం వచ్చింది వాకాటి నారాయణకు. నిజంగా పోలీసులే అయితే.. ఇలా డబ్బు డిమాండ్ చేయరని అర్థమైంది. వెంటనే నెల్లూరులోని వేదాయపాలెం పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ ఇచ్చారు. పేరుమోసిన రాజకీయ నాయకుడికే ఇలా జరిగితే.. ఇక సామాన్యుడి పరిస్థితి ఏంటి చెప్పండి.ఆడవాళ్లూ మీరు కచ్చితంగా జాగ్రత్తగా ఉండాల్సిందే. ప్రతీసారి డబ్బులు దోచేందుకే ఇలా డిజిటల్ అరెస్ట్ చేస్తారని చెప్పడానికి లేదు. 'న్యూడ్ డిజిటల్ అరెస్ట్' అనేది చాలా మంది విని ఉండరు. ఈమధ్య న్యూడ్ డిజిటల్ అరెస్టులు కూడా జరుగుతున్నాయి. సపోజ్.. మీ కొడుకు లేదా కూతురు డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడ్డారనో, సెక్స్ రాకెట్‌లో దొరికారనో చెప్పి.. వాళ్లు చదువుతున్న స్కూల్ లేదా కాలేజ్ డిటైల్స్ చెప్పి, ఇన్‌స్టిట్యూట్ ఐడీ కార్డ్ చూపించి బెదిరిస్తారు. వెంటనే 'తానేం చేయాలో చెప్పండి' అనే ఆన్సర్ వస్తుంది ఆ తల్లి నుంచి. ఇంట్లో ఇంకెవరైనా ఉన్నారా లేరా అనే వివరాలు తీసుకుని, ఎవరెవరు ఎప్పుడొస్తారో తెలుసుకుని.. ఆట మొదలుపెడతారు. ఆ వీడియో కాల్‌లోనే.. మహిళలను దుస్తులు విప్పాలని బెదిరిస్తారు. వివస్త్రలను చేసి, ఆ విజువల్స్ రికార్డ్ చేసి, అప్పుడు మరోరకంగా బెదిరించడం మొదలుపెడతారు. ఈమధ్య తెలుగు రాష్ట్రాల్లోని ఓ యువతికి కూడా ఇదే తరహా కాల్ వచ్చింది. 'న్యూడ్ డిజిటల్ అరెస్ట్' చేసేలా అవతలి వాళ్లు బెదిరించడంతో.. ఆ ఎత్తుగడను పసిగట్టిన ఆ యువతి వెంటనే సైబర్ క్రైమ్‌కి రిపోర్ట్ చేసింది. సో, డిజిటల్ అరెస్ట్ అంటే కేవలం డబ్బుల కోసమే అనుకోడానికి కూడా వీల్లేదు.డిజిటల్ అరెస్ట్ గురించి ఎన్ని ఉదాహరణలు చెప్పుకున్నా తప్పులేదు. ఎందుకంటే.. ఒక్కోసారి ఒక్కో టైప్‌లో మోసం జరుగుతుంటుంది కాబట్టి. పైగా ప్రజలకు కూడా పూర్తి అవగాహన ఉండి తీరాల్సిన అంశం ఇది. వీడియో కాల్‌లో బెదిరించేవాళ్లు సాధారణ వ్యక్తుల్లా, అల్లాటప్పాగా ఉంటారనుకుంటే పొరపాటే. తాము పోలీసులం అంటారు, సీబీఐ అధికారులమని చెబుతారు. లేదా ఇన్‌కమ్ ట్యాక్స్ ఆఫీసర్స్, ఈడీ ఆఫీసర్స్ అని చెప్పుకుంటారు. ఆ వీడియో కాల్ చేసే వ్యక్తి బ్యాక్‌గ్రౌండ్ చూస్తే ఆశ్చర్యపోతారు. ఎందుకంటే, అది నిజమైన పోలీస్ స్టేషనే లేదా సీబీఐ ఆఫీసే అనిపించేంతగా సెట్టింగ్ వేస్తారు. యూనిఫామ్స్ వేసుకుంటారు, ఐడీలు పెట్టుకుంటారు, పక్కనే ఇండియన్ ఫ్లాగ్ పెట్టి, టేబుల్ మీద నాలుగు సింహాల బొమ్మపెట్టి, నకిలీ ఐడీ కార్డులు చూపిస్తుంటారు. ఇలాంటి సెట్టింగ్‌తోనే, పోలీస్ యూనిఫామ్ వేసుకునే బెంగళూరులో ఒక వ్యక్తిని మోసం చేశారు. ఏకంగా 20 లక్షలు ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు. 'డ్రగ్స్ దొరికాయి, మీ పేరు మీద కేసు బుక్ అయింది' అని భయపెట్టి, సెటిల్ చేసుకోకపోతే జైలుకు వెళ్లాల్సి వస్తుందని వార్నింగ్ ఇచ్చారు. ఇందాక చెప్పుకున్నట్టు.. ఆ 20 లక్షలు అకౌంట్లో పడేదాకా వదిలిపెట్టరు. వీడియో కాల్ ఆఫ్ చేయనివ్వరు. ఎందుకంటే.. వాళ్ల దగ్గర మన డిటైల్స్ అన్నీ పక్కాగా ఉంటాయి కాబట్టి. అవసరమైతే.. ఆధార్ జిరాక్సులు, పాన్ కార్డు, ఐడీ ప్రూఫ్స్ కూడా చూపిస్తారు. పైగా మాట్లాడుతున్నది నిజమైన పోలీసులే అని బిల్డప్ ఇస్తారు కాబట్టి.. చదువుకున్న వాళ్లు సైతం బోల్తా పడాల్సిందే. అంతలా గడగడలాడిస్తారు. లేకపోతే.. 20 లక్షలు ట్రాన్స్‌ఫర్ చేయడం అంత ఈజీనా చెప్పండి. అలా ట్రాన్స్‌ఫర్ చేసేలా చేయగలిగారంటే ఎంత భయపెట్టి ఉంటారు..?ఎవరో వీడియో కాల్ చేసి బెదిరించినంత మాత్రాన.. 20 లక్షల రూపాయలు అలా ఎలా ఇచ్చేస్తాడు అని అంటారేమో. సరే.. మరో ఎగ్జాంపుల్ చెబుతా. ఈ ఉదాహరణలో ఏకంగా 3 కోట్ల రూపాయలు పోగొట్టుకున్నారొకరు. పైగా ట్రాప్‌లో పడింది ఓ డాక్టర్. వీడియో కాల్ చేసిన ఓ సైబర్ నేరగాడు తాను ట్రాయ్ అధికారిని అంటూ చెప్పుకున్నాడు. మీ మొబైల్ నెంబర్‌తో హవాలా రూపంలో పెద్ద మొత్తంలో డబ్బు పంపించారని బెదిరించాడు. మరో రెండు గంటల్లో నెంబర్ బ్లాక్ కాబోతోందని హడావుడి చేశాడు. వెంటనే సైబర్ క్రైమ్ ఆఫీసర్‌ను అంటూ మరో కాల్. ఆ తరువాత ఐపీఎస్ అధికారిని అంటూ మరో కాల్. 'మీపై ఎంక్వైరీకి ఆదేశిస్తూ సుప్రీంకోర్టు జస్టిస్ ఇచ్చిన ఆర్డర్ ఇది' అంటూ ఓ కాపీ చూపించాడు. 'మిమ్మల్ని డిజిటల్ అరెస్ట్ చేస్తున్నాం' అని చెప్పి ఎవరితోనూ మాట్లాడకూడదు, ఎవరినీ కలవకూడదని బెదిరించారు. అలా 10 రోజుల పాటు వేధించారు. ఏకంగా 3 కోట్ల రూపాయలు ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు. మోసాలు ఇలా కూడా జరుగుతాయని అప్పటికి ఇంకా ఆ డాక్టర్‌కి తెలియదనుకుంటా. దాన్నే క్యాష్ చేసుకున్న సైబర్ నేరగాళ్లు వైద్యురాలిని డిజిటల్ అరెస్ట్ చేసి కోట్లు కొల్లగొట్టారు.ఇందాక చెప్పినట్టు ఎదుటివాళ్ల ఎమోషన్స్‌తో ఆడుకుంటారు సైబర్ నేరగాళ్లు. 'మీ భర్తను కిడ్నాప్ చేశాం.. కావాలంటే ఆయన ఏడుపు వినండి' అంటూ ఓ ఏడుపు వినిపిస్తారు. కన్ఫామ్ చేసుకోడానికి వాళ్లాయనకు కాల్ కూడా చేయనివ్వరు. 'కాల్ కట్ అయిందా.. ఆయన మిగలరు' అంటూ బెదిరిస్తారు. ఇది రియల్‌గా జరిగింది కూడా. ఓ ఇల్లాలికి ఇలాగే ఫోన్ చేసి, రాత్రంతా వీడియో కాల్‌లోనే ఉంచి, ఎటూ కదలకుండా చేసి, డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు. నోయిడాకు చెందిన ఓ మహిళను డిజిటల్ అరెస్ట్ పేరుతో దోచుకున్నారు. 'మీ ఆధార్ కార్డుతో సిమ్ కొన్నారు. దాన్ని ముంబైలో మనీ లాండరింగ్‌కు వాడుకున్నారు' అని బెదిరించాడు. కేసు, ఎంక్వైరీ అనే సరికి ఆమె గడగడలాడిపోయింది. ఆ భయాన్ని క్యాచ్ చేసిన సైబర్ నేరగాడు.. ఇంకింత రెచ్చిపోయాడు. ఎంక్వైరీ అంటూ కాల్ ట్రాన్స్‌ఫర్ చేసి, మరొకరితో మాట్లాడించాడు. అలా.. ఉదయం తొమ్మిదిన్నరకు మొదలుపెడితే.. రాత్రి 7 గంటల వరకు నాన్-స్టాప్‌గా వీడియో కాల్ చేస్తూనే ఎంక్వైరీ పేరుతో టార్చర్ చూపించాడు. అలా 11 లక్షల రూపాయలు ట్రాన్స్‌ఫర్ చేసుకునే దాకా కాల్ కట్ చేయలేదు. హైదరాబాద్?అడిక్‌మెట్‌కు చెందిన వృద్ధురాలికి కూడా ఇలాగే కాల్ చేసి ఏకంగా 5 కోట్ల 90 లక్షల రూపాయలు దోచేశారు. 'డిజిటల్ అరెస్ట్' చేశామని బెదిరించి.. ఆ వృద్ధురాలి బ్యాంక్ అకౌంట్‌తో పాటు ఎఫ్‌డీలు, పీపీఎఫ్ అకౌంట్లలోని డబ్బును కాజేశాడు. హైదరాబాద్‌లోని ఆర్.సీ.పురంలోని %దీ‌ఎజూ% టౌన్‌షిప్ సమీపంలో ఉండే 80 ఏళ్ల వ్యక్తికి ఇలాగే వీడియో కాల్ చేసి.. 4 కోట్ల 98 లక్షల రూపాయలు ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు. ఆ వృద్ధుడిని ఏకంగా నెల రోజుల పాటు వేధించారు. మనీలాండరింగ్ కేసు ఫైల్ చేశామని చెప్పి.. విడతల వారీగా 5 కోట్లు కొట్టేశారు. హైదరాబాద్ నాచారంలోని ట్రాన్స్‌కో రిటైర్డ్ సీఈని కూడా ఇలాగే మనీలాండరింగ్ పేరుతో బెదిరించి.. 4 కోట్ల 82 లక్షల రూపాయలు ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు.అనంతపురం జిల్లాలో కూడా ఓ డిజిటల్ అరెస్ట్ జరిగింది. రైల్వే ఎంప్లాయ్‌ని డిజిటల్ అరెస్ట్ చేసి ఏకంగా 72 లక్షలు దోచేశారు. గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని చంద్రప్రియ నగర్‌కు చెందిన షేక్ మహమ్మద్ వలీ.. రైల్వే గార్డ్‌గా పనిచేస్తున్నారు. ముంబై క్రైమ్ బ్రాంచ్ నుంచి కాల్ చేస్తున్నామని కొందరు, సీబీఐ ఆఫీసర్స్ అని చెప్పి మరికొందరు బెదిరించారు. మీపై కేసు ఫైల్ అయిందంటూ భయపెట్టి.. అరెస్ట్ చేయకుండా ఉండాలంటే డబ్బులు ఇవ్వాలని ఫోర్స్ చేశారు. కూతుళ్ల పెళ్లిళ్ల కోసం దాచిన డబ్బులు తీసి మరీ ఆ సైబర్ నేరగాళ్ల చేతిలో పెట్టారు ఆ రైల్వే ఉద్యోగి. ఈమధేజనగామ జిల్లా పాలకుర్తిలో ఓ వ్యక్తి నుంచి 88వేలు కొట్టేశారు. వాళ్ల అబ్బాయి ఫారెన్‌లో చదువుతున్నాడు. సైబర్ నేరగాళ్లు వాట్సాప్ కాల్?చేసి.. తాము సీబీఐ నుంచి మాట్లాడుతున్నామని చెప్పారు. 'మీ అబ్బాయి ఓ అమ్మాయిని యాక్సిడెంట్ చేశాడని' బెదిరించాడు. గాయపడ్డ వారికి చికిత్సతో పాటు, కేసు లేకుండా ఉండేందుకు 3 లక్షలు డిమాండ్ చేశాడు. కాల్?కట్ చేస్తే మీ అబ్బాయిని కాల్చేస్తామని సైబర్ నేరగాళ్లు బెదిరించారు. ఆ భయానికి అకౌంట్లో ఉన్న 88 వేలు పంపించారు. అప్పటి వరకు కాల్ కట్ చేయనీయకుండా డిజిటల్ అరెస్ట్ చేశారు. ఈలోపు.. అతని భార్య కుమారుడికి ఫోన్ చేసింది. ఎలాంటి యాక్సిడెంట్ చేయలేదని చెప్పడంతో మోసపోయామని తెలుసుకున్నారు. సో, డిజిటల్ అరెస్టులు ఆషామాషీగా జరగవు. దాదాపుగా ఎమోషన్స్‌తో ఆడుకోవడమే ఉంటుందక్కడ. అందుకే, చాలా ఈజీగా డబ్బులు పోగొట్టుకుంటున్నారు.ఈ సైబర్ నేరగాళ్లు ఎవరినైనా టార్గెట్ చేశారంటే.. లక్షలు, కోట్లు ఇచ్చేదాకా వదిలిపెట్టరు. వీడియో కాల్‌లో ఎలా హడావుడి చేస్తారంటే.. కనీసం బాత్‌రూమ్‌కి కూడా వెళ్లనివ్వరు. ఒకవేళ బాత్‌రూమ్‌కు వెళ్లినా డోర్ తెరిచే వెళ్లాలంటారు. కాదని కాల్ కట్ చేస్తే.. ఇంటిబయట ఉన్న పోలీసులు లోపలికి వస్తారని, అరెస్ట్ చేసి ముంబై తీసుకొస్తారని బెదిరిస్తారు. ఇలా జరిగింది కూడా. ఇలా డిజిటల్ అరెస్ట్ పేరు చెప్పి.. ఈ ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ దాకా ఏకంగా 120 కోట్ల రూపాయలు కాజేశారు. ఈమధ్యకాలంలో ఈ డిజిటల్ అరెస్ట్ అరాచకాలు మరీ ఎక్కువైపోయాయి. ఇప్పటి వరకు 10వేల 567 కేసులు నమోదయ్యాయి. దేశవ్యాప్తంగా రోజుకు 6 కోట్ల రూపాయలు కాజేస్తున్నారని లెక్కలు చెబుతున్నాయి. సో, డిజిటల్ అరెస్ట్‌పై ప్రజలు అవగాహనతో ఉండడం తప్ప ప్రస్తుతానికి చేయగలిగిందేం లేదుఅందుకే, మొన్న ప్రధాని మోదీ మన్ కీ బాత్‌లో చాలా క్లియర్‌గా చెప్పారు. అసలు భారతీయ చట్టాల్లో 'డిజిటల్ అరెస్ట్' అన్న పదమే లేదని చాలా స్పష్టంగా చెప్పారు మోదీ. పోలీసులం అని చెప్పి, సీబీఐ-ఈడీ అధికారులం అంటూ ఎవరైనా కాల్ చేస్తే అస్సలు భయపడొద్దని స్వయంగా ప్రధానే చెప్పారు. ఒక్కక్షణం వివేకంతో ఆలోచించాలి తప్పితే.. వాళ్లు అడిగిన సమాచారం అంతా ఇవ్వకూడదన్నారు. అనుమానం వచ్చిన వెంటనే కాల్ కట్ చేయడమో, ఇంట్లోని వాళ్లకు చెప్పడమో చేయాలని, ఆ తరువాత పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ ఇవ్వాలని చెప్పారు. మరో ప్రధానమైన విషయం కూడా చెప్పారు ప్రధాని మోదీ. సాధారణంగా ప్రభుత్వ అధికారులు గానీ, సంస్థలు గానీ.. వీడియో కాల్ చేసి బెదిరించటం, భయపెట్టటం, విచారణ చేయడం జరగదు అన్నారు. చట్టం అందుకు ఒప్పుకోదన్నారు. సో, కాల్ చేసి బెదిరిస్తున్నారంటే అది కచ్చితంగా ఫ్రాడ్ అని గుర్తుపెట్టుకోవాలన్నారు. అవసరమైతే.. పోలీస్ స్టేషన్‌కే వస్తామని ఎదురు చెప్పాలని సలహా ఇచ్చారు.ఏదేమైనా.. ముందుగా ప్రజల్లో అవగాహన వస్తేనే చాలా వరకు క్రైమ్స్ తగ్గిపోతాయి. అలాగని ప్రభుత్వం కూడా ఊరికేం ఉండడం లేదు. కేంద్ర ప్రభుత్వం ఈ డిజిటల్ అరెస్టులు, సైబర్ క్రైమ్స్‌పై హైలెవెల్ కమిటీ వేసింది. ఒక్కో క్రైమ్‌ని కచ్చితంగా ఛేదించేలా ఆదేశాలిచ్చింది. కేవలం డిజిటల్ అరెస్టుల రూపంలోనే కాదు.. డిజిటల్ ట్రేడింగ్, డేటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ పేరు చెప్పి కోట్లకు కోట్లు దోచేస్తున్నారు. ఇలా దేశవ్యాప్తంగా 1,776 కోట్లు కాజేశారు. పైగా ఈ సైబర్ నేరాల్లో సగం మూడు దేశాల నుంచే ఆపరేట్ అవుతున్నాయి. మయన్మార్, లావోస్, కంబోడియాకు చెందిన సైబర్ నేరగాళ్లు.. భారతీయులే టార్గెట్‌గా దోచేస్తున్నారు. ఈ ఏడాది ట్రేడింగ్ స్కామ్‌లలో 1,420 కోట్లు, ఇన్వెస్ట్‌మెంట్ పేరుతో 222 కోట్లు, డేటింగ్ స్కామ్‌లలో 13 కోట్లు కొల్లగొట్టారు. సో, ఎవరేం అడిగినా సమాచారం ఇవ్వొద్దు. ఆధార్, పాన్, ఏటీఎం, క్రెడిట్ కార్డ్ డిటైల్స్‌తో పాటు ఓటీపీలు చెప్పొద్దు. మెసేజ్‌లు, వాట్సాప్‌లలో వచ్చే లింక్‌లను క్లిక్ చేయడం, తెలియని యాప్స్ డౌన్‌లోడ్ చేసుకోవడం చేయొద్దు. ఒకవేళ మోసపోతే.. ఏమాత్రం ఆలస్యం చేయకుండా సైబర్ క్రైమ్‌కి కంప్లైంట్ చేస్తే పోయిన డబ్బు రాబట్టుకోవచ్చు కూడా. సో, ప్రభుత్వాలు, పోలీసులు ఎన్ని జాగ్రత్తలు, ఎన్ని చట్టాలు చేసినా.. ప్రజలు అప్రమత్తంగా లేకపోతే మాత్రం చేయగలిగిందేం లేదు.




# రూ.600కే మూడు గంటల్లో చెన్నై-కోల్‌కతా ప్రయాణం

## ఇ-ఫ్లైయింగ్ బోట్‌ను ఆవిష్కరించిన వాటర్ ఫ్లై టెక్నాలజీస్



చెన్నై-కోల్‌కతాకు రూ.600 ఖర్చుతో కేవలం మూడు గంటల్లోనే ప్రయాణం చేయవచ్చు. నమ్మట్లేదు కదా.. నిజమేనండి.. చెన్నైకి చెందిన స్టార్టప్ కంపెనీ వాటర్ ఫ్లై టెక్నాలజీస్ తయారు చేసిన ఇ-ఫ్లైయింగ్ బోట్ ద్వారా ఇది సాధ్యమవుతుంది. ఐఐటీ మద్రాస్ సాయంతో ఈ కంపెనీ తయారు చేసిన వింగ్-ఇన్-గ్రౌండ్ (విగ్) క్రాఫ్ట్‌ను బెంగళూరులోని ఏరో ఇండియా 2025లో ఆవిష్కరించారు. దీనివల్ల కేవలం రూ.600 ఖర్చుతో మూడు గంటల్లో చెన్నై-కోల్‌కతా మధ్య ప్రయాణం సాగించవచ్చని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు.ఇ-ఫ్లయింగ్ బోట్ 'విగ్ క్రాఫ్ట్ గ్రౌండ్ ఎఫెక్ట్' అనే సూత్రంపై ఆధారపడి పనిచేస్తుంది. నీటి నుంచి సుమారు నాలుగు మీటర్ల ఎత్తులో ఇది ఎగురుతుంది. ఇది గాల్లో నిలకడగా ఎగురుతూనే నిర్దిష్ట వేగంతో ప్రయాణిస్తుందని కంపెనీ అధికారులు తెలిపారు. గంటకు 500 కిలోమీటర్ల గరిష్ట వేగం దీని సొంతమని చెబుతున్నారు. ఈ ఫ్లయింగ్ బోట్ విగ్ క్రాఫ్ట్ పూర్తిస్తాయిలో అందుబాటులోకి వస్తే చెన్నై నుంచి కోల్‌కతాకు 1,600 కిలోమీటర్ల ప్రయాణానికి సీటుకు కేవలం రూ.600 ఖర్చు అవుతుందని అంటున్నారు. ఇది ఏసీ త్రీ టైర్ రైలు టికెట్ కంటే చాలా చౌక.ఈ ఎలక్ట్రానిక్ ఫ్లయింగ్ బోట్‌ను జీరో-కార్బన్ ఉద్గారాలే లక్ష్యంగా రూపొందించినట్లు కంపెనీ తెలిపింది. సాంప్రదాయ విమాన ప్రయాణాలకు ఇది ప్రత్యామ్నాయంగా మారుతుందని అధికారులు అభిప్రాయపడుతున్నారు. కర్బన ఉద్గారాలను తగ్గించడంపై, పర్యావరణ అనుకూల రవాణా పరిష్కారాలను అందించడంపై కంపెనీ దృష్టి పెట్టినట్లు చెబుతున్నారు.

### భవిష్యత్తు ప్రణాళికలు

వాటర్ ఫ్లై టెక్నాలజీస్ వచ్చే ఏడాది నాటికి నాలుగు టన్నుల పేలోడ్‌ను తీసుకెళ్లే సామర్థ్యం కలిగిన ఫ్లయింగ్ బోట్లను రూపొందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. పూర్తిస్థాయిలో 20 సీట్ల సామర్థ్యంతో విగ్ క్రాఫ్ట్‌ను అభివృద్ధి చేయాలని యోచిస్తోంది. 2029 నాటికి చెన్నై-సింగపూర్ వంటి ఖండాంతర మార్గాల్లోనూ ప్రయాణాలు సాగించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపింది.

తెలంగాణ సేన

శనివారం 15 - 02 - 2025

# ‘తండేల్’లో ప్రేమికులు వీరే..



శ్రీకాకుళం జిల్లా కె. మత్స్యలేశం గ్రామంలో జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా తండేల్ చిత్రాన్ని తెరకెక్కించినట్లు ఆ చిత్ర యూనిట్ చెప్పుకుంది.కె. మత్స్యలేశం గ్రామస్థులు కొందరు వేటకు వెళ్లి పాకిస్తాన్ నేవీకి చిక్కడం, 14 నెలల తర్వాత రిలీజ్ కావడం, వారి కుటుంబాలు పడిన ఆవేదన అంతా ఈ చిత్రంలో చూపించారని గ్రామస్థులు చెబుతున్నారు.ఈ సినిమాతో తమ గ్రామం పేరు ఇప్పుడు అందరికీ తెలిసిందని, ఇందులో ప్రధాన పాత్రలన్నీ కూడా తమ గ్రామస్థులవే కావడంతో ఇప్పుడు తమ గ్రామం, తాము చిన్నపాటి సెలబ్రిటీలుగా మారిపోయామని కె. మత్స్యలేశం గ్రామస్థులు బీబీసీతో చెప్పారు.

తండేల్ సినిమాతో కె. మత్స్యలేశం గ్రామాన్ని తండేల్ గ్రామమంటూ అంతా చెప్పుకుంటున్నారు.తండేల్ సినిమా మూల కథకు ఆధారమైన ఈ గ్రామంపై మీడియాలో అనేక కథనాలు వస్తున్నాయి.అలాగే ఈ సినిమా, గ్రామంలో కొద్దిపాటి రాజకీయ వివాదాన్ని కూడా లేపింది.ఇంతకీ తండేల్ అనే పదానికి అర్థమేంటి? తండేల్ గ్రామంగా పేరు పొందిన కె.మత్స్యలేశంలో ప్రస్తుత పరిస్థితి ఏంటి?గ్రామస్థులు తండేల్ సినిమా కథపై ఏమంటున్నారు? తండేల్ సినిమాతో రేగిన రాజకీయ వివాదమేంటో కూడా చూద్దాం.

తండేల్ సినిమా తర్వాత ‘తండేల్’ అంటే ఏంటని చాలా మంది తెలుసుకోవాలని అనుకున్నారు. ఇది తెలుగు పదం కాదు. గుజరాతీ పదం.గుజరాత్‌కు చెందిన మత్స్యకారుల్లోని ఒక వర్గానికి చెందినదే తండేల్ అనే పదం. సముద్రంలో వేటకు వెళ్లే బృందానికి వీళ్లు నాయకత్వం వహిస్తుంటారు. వీరిని తండేల్ అని పిలుస్తుంటారు.ఇలా తండేల్ అని పిలుచుకునే మత్స్యకారుల వద్దకే కె. మత్స్యలేశం గ్రామానికి చెందిన మత్స్యకారులు పనికి వెళుతుంటారు. దాంతో ఈ తండేల్ అనే పదం ఈ గ్రామస్థులకు పరిచయమైంది. శబ్దం కూడా ఆసక్తికరంగా ఉండటంతో వేటకు వెళ్లే తెలుగు మత్స్యకారులు కూడా తమ బృందానికి నాయకత్వం వహించే వ్యక్తిని ‘తండేల్’ అని పిలవడం అలవాటు చేసుకున్నారు.ఇందులో జూనియర్ తండేల్, సీనియర్ తండేల్ అని కూడా ఉంటారు. వయసు, వేటకు వెళ్లే అనుభవం ఆధారంగా పిలుస్తుంటామని గత ఇరవై ఏళ్లుగా గుజరాత్‌లోని వేరావల్ తీరానికి వేటకు వెళ్తున్న సీనియర్ తండేల్ రామారావు బీబీసీతో చెప్పారు.“గుజరాత్‌లో తండేల్ అంటే బోటుకి, అందులోని సభ్యులకు నాయకత్వం వహించేవాడు. వారి బాధ్యత మొత్తం ఆయనదే. గుజరాత్‌లోనే ఎక్కువ ఉండటంతో మాకు ఆ పదం అలవాటైపోయింది. ఇక్కడైనా అక్కడైనా నన్ను తండేల్ అనే అంటారు” అని చెప్పారు తండేల్ రామారావు.తండేల్ సినిమాలో ఈ రామారావు నిజ జీవిత పాత్రనే నాగచైతన్య, రామారావు భార్య నూకమ్మ పాత్రని సాయిపల్లవి పోషించినట్లు సినిమా బృందం ప్రకటించింది.

**తండేల్ సినిమాకి ఆధారమైన కథ ఇక్కడ ఎలా మొదలైందంటే...**

శ్రీకాకుళం జిల్లాలోని మత్స్యకారులు చేపల వేట కోసం గుజరాత్, కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలకు వెళ్తుంటారు.వేట సమయంలో జీపీఎస్ పని చేయకపోవడం, వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం వంటి కారణాలతో సముద్రంలో దారి తప్పి అప్పుడప్పుడు పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక బోర్డర్లలో ప్రవేశించి అక్కడి కోస్ట్ గార్డు, నేవీలకు చిక్కి జైళ్ల పాలవుతుంటారు.శ్రీకాకుళం జిల్లాలోని డి. మత్స్యలేశం పంచాయతీలోని కె. మత్స్యలేశం గ్రామంలో తండేల్ సినిమా కథ మొదలైంది.ఇక్కడ నుంచి ఏటా ఫిషింగ్ సీజన్ (జులై–ఫిబ్రవరి) లో వందల మంది మత్స్యకారులు జీవనోపాధి కోసం గుజరాత్ తీరంలోని వేరావల్‌కు వలస వెళ్తుంటారు.ఈ ఏడెనిమిది నెలలు కుటుంబాలకు దూరంగా అక్కడే ఉంటారు.కె. మత్స్యలేశానికి చెందిన మత్స్యకారులు 2018 నవంబర్‌లో చేపల వేటకు గుజరాత్ వెళ్లారు. అక్కడి నుంచి అనుకోని పరిస్థితుల్లో 22 మంది పాకిస్తాన్ కోస్ట్ గార్డుకు చిక్కారు.ఇది గమనించిన కొందరు మత్స్యకారులు విషయాన్ని భారత అధికారులకు, వారి కుటుంబసభ్యులకు తెలిపారు.పాకిస్తాన్ కోస్ట్ గార్డు అధికారులు తమకు చిక్కిన మత్స్యకారులను కరాచీ జైలుకి తరలించారు.“మా ఆధార్ కార్డులు, సెల్‌ఫోన్లు తీసుకున్నారు. 14 నెలలు అక్కడి జైల్లోనే ఉన్నాం. తిరిగి వస్తామని అనుకోలేదు. ఎట్టకేలకు ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు, మీడియా సహకారంతో 14 నెలల తర్వాత భారతదేశంలో అడుగుపెట్టాం. ఆ సమయంలో మా కుటుంబాలు, మేం పడిన ఆవేదన అంతా ఇంతా కాదు. అదంతా సినిమాలో చూపించారు. జెట్టీలు కడితే ఇలా వలసకు వెళ్లి కష్టాలు ఎదుర్కొవాల్సిన పరిస్థితులు ఉండవని ఈ సినిమా ద్వారా మరోసారి చెప్పారు. ప్రభుత్వాలు పట్టించుకుంటాయో లేదో మరి” అని మత్స్యకారుడు వి. రాము బీబీసీతో చెప్పారు.



**తండేల్ తర్వాత గ్రామంలో పరిస్థితి ఎలా ఉందంటే...**

ఈ సినిమా షూటింగ్ జరుగకముందే కె. మత్స్యలేశం మత్స్యకారులతో మాట్లాడేందుకు హీరో నాగచైతన్య, చిత్ర బృందం ఇక్కడికి రావడంతో కె. మత్స్యలేశం గ్రామం ఫోకస్‌లోకి వచ్చింది.సినిమా విడుదల తర్వాత కె. మత్స్యలేశం గ్రామంలో కాస్త హుషారైన వాతావరణం కనిపించింది.అక్కడక్కడ నాగచైతన్యతో మత్స్యకారులున్న బ్యానర్లు కనిపించాయి. ఈ సినిమా ద్వారా తమ గ్రామం అందరికీ తెలిసిందంటూ దాదాపు గ్రామంలోని మత్స్యకారులందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు.“సినిమా చూసి నేను హ్యాపీగా ఫీలయ్యాను. మా మత్స్యకారుల రియల్ స్టోరీ. మా మారుమూల గ్రామం కోసం పాన్ ఇండియా స్థాయిలో ఒక సినిమా వచ్చిందంటే గ్రేట్ కదా” అని బీబీసీతో నూకమ్మ చెప్పారు. తండేల్ సినిమాలో ఈమె పాత్రనే సాయిపల్లవి పోషించారు.“మా చుట్టుపక్కల గ్రామాలతో పాటు, శ్రీకాకుళం వెళ్లినా కూడా రియల్ తండేల్, రియల్ సాయిపల్లవి అంటున్నారు. మాతో పాటు పాకిస్తాన్‌లో చిక్కుకున్న మత్స్యకారులందర్నీ హీరోలంటూ మాట్లాడుకుంటున్నారు” అని నూకమ్మ చెప్పారు.

**సినిమాతో వెలుగులోకి...**

ఈ సినిమా ద్వారా గ్రామానికి, తమకు కాస్త పేరు వచ్చిందని కొందరు మత్స్యకారులు అన్నారు. అయితే, తమకు కావాల్సింది అది కాదని వారు అంటున్నారు. అప్పన్న అనే మహిళ బీబీసీతో మాట్లాడుతూ ఏమన్నారంటే.“పాకిస్తాన్‌కు చిక్కినప్పుడు, విడుదలైనప్పుడు ప్రభుత్వాలు... ఇప్పుడు సినిమా కోసం నటులు ఎంతో కొంత సాయం చేశారు. కానీ, అసలు వేట కోసం గుజరాత్ లేదా వేరే దేశం ఎందుకు వెళ్లాలి? జెట్టీలు కడితే మా ఊరిలోనో, పక్కనో వేట చేసుకుంటాం కదా?సినిమా తీశారని మీరంతా మా ఊరు వస్తున్నారు. కానీ, మా ఊర్లో ఏముందసలు? మీరు చూశారు కదా... మూడు పూటలు తిని, మంచి బట్ట కట్టినోళ్లు బాగా ఉన్నోళ్ల కిందే లెక్క ఇక్కడ. కానీ, ఆ పరిస్థితి మా ఊర్లో లేదు. పేద బతుకులు మావి” అన్నారు అప్పన్న.“సినిమా పక్కన పెట్టండి. జెట్టీలు నిర్మించి వలసలు ఆరికడతామని గతంలో చంద్రబాబు, జగన్, పవన్ కల్యాణ్ అందరూ మాటిచ్చారు. ఎవరైనా కనికరించి, జెట్టీలు కడితే ఇక్కడే ఉండేటట్లు ఏర్పాటు చేస్తే బాగుంటుందని” మత్స్యకారుడు రామారావు అన్నారు.

**‘తండేల్’ తో రాజకీయం**

కె. మత్స్యలేశం మత్స్యకారులు పాకిస్తాన్‌కు చిక్కినప్పుడు (2018 నవంబర్) టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉంది. వారు విడుదలైనప్పుడు (2020 జనవరి) వైసీపీ అధికారంలో ఉంది.ఈ రెండు ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం తమ విడుదలకు ఎంతో సహాయం చేశాయని, అలాగే కష్టంలో ఉన్నప్పుడు ఆర్థికంగా ఆదుకున్నాయని మత్స్యకారులు చెప్తున్నారు.కానీ, వైసీపీ ప్రభుత్వం మత్స్యకారులను విడుదల చేసేందుకు కృషి చేసిందని, దానిని సినిమాలో చూపించలేదని కొందరు గ్రామస్థులు అంటున్నారు.అప్పుడు శ్రీకాకుళం ఎంపీగా ఉన్న రామ్మోహన్ నాయుడు కేంద్రంతో జరిపిన సంప్రదింపుల వల్లే వీరి విడుదల సాధ్యమైందని మరి కొందరు అంటున్నారు.ఈ విషయంలో మాత్రం గ్రామంలోని ప్రజలు రెండు వర్గాలుగా విడిపోయి మాట్లాడటం కనిపించింది. ఇదే సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది.

**అసలు జెట్టీ అంటే ఏంటి?**

జెట్టీ అనేది తీరప్రాంతాన్ని అలల ప్రవాహం, అటుపోట్ల నుంచి రక్షించే ఒక నిర్మాణం. మత్స్యకారుల బోట్లను లంగరు వేసుకునేందుకు నిర్మించే జెట్టీలు సాధారణంగా రాయి లేదా కాంక్రీటుతో నిర్మిస్తారు. అవి తీరం నుంచి సముద్రపు నీటిలోకి నిర్మిస్తారు.గుజరాత్, కేరళ, తమిళనాడులోని తీరప్రాంతాల్లో ప్రతి 20, 30 కిలోమీటర్లకు ఒక జెట్టీ ఉంటుందని, శ్రీకాకుళం జిల్లాకు చూసుకుంటే విశాఖపట్నం దాటిన తర్వాత మళ్లీ ఎక్కడ జెట్టీ లేదని మత్స్యకారులు చెప్పారు.“జెట్టీ లేకపోతే అలలు, ఆటుపోట్ల వల్ల వేటలో ఉన్న పడవలు తిరగబడి, చనిపోయిన సంఘటనలు చాలా చూశాం. జెట్టీ ఉంటే అలాంటి పరిస్థితి రాదు. వానొచ్చినా, తుపానొచ్చినా మా పడవలు అన్నింటిని జెట్టీ దగ్గరే కట్టేసుకొవచ్చు. అది లేకపోవడం వల్ల తుపాన్ల సమయంలో మా బోట్లు ధ్వంసమైపోతున్నాయి. గుజరాత్‌లో అయితే ఎక్కడికక్కడ జెట్టీలుంటాయి” అని మత్స్యకారుడు నూకరాజు చెప్పారు.

# న్యాయమూర్తి నాస్తికుడు కానవసరం లేదు

ఇతర మతాల విషయంలో నిష్పాక్షికంగా ఉండేందుకు న్యాయమూర్తి నాస్తికుడు కానవసరం లేదు

జస్టిస్ డీవై చంద్రచూడ్

జస్టిస్ డీవై చంద్రచూడ్, సుప్రీంకోర్ట్ ఆఫ్ ఇండియా, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి,

అయోధ్యలో రామ మందిర నిర్మాణం కేసులో తీర్పు వెలువరించడానికి ముందు, ఈ సమస్యకు పరిష్కారం చూపించమని దేవుడిని ప్రార్థించాననే వార్తల్ని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధనుంజయ్ యశ్వంత్ చంద్రచూడ్ తిరస్కరించారు.అయోధ్య వివాదంలో తీర్పు, ఆర్టికల్ 370, న్యాయ శాఖలో పారదర్శకతతో పాటు అనేక అంశాలపైన జస్టిస్ చంద్రచూడ్ బీబీసీ ప్రతినిధి స్టీవెన్ సేకర్‌తో ఎక్స్‌క్లూజివ్ ఇంటర్వ్యూలో మాట్లాడారు.“రామ మందిర వివాదంపై నిర్ణయం తీసుకోవడానికి ముందు మార్గం చూపించాలని మీరు భగవంతుడిని ప్రార్థించారా?” అని స్టీవెన్ అడిగారు.ఈ ప్రశ్నకు జస్టిస్ చంద్రచూడ్ సమాధానం ఇస్తూ “ఇది పూర్తిగా అబద్ధం. సామాజిక మాధ్యమాల్లో ఈ ప్రచారం జరిగింది. నా వ్యాఖ్యల్ని తప్పుగా అర్థం చేసుకున్నారు” అని చెప్పారు.జస్టిస్ డీవై చంద్రచూడ్ 2022 నవంబర్ నుంచి 2024 నవంబర్ 10వరకు భారత ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నారు.చంద్రచూడ్ ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న సమయంలోనే అనేక ముఖ్యమైన అంశాల మీద సుప్రీంకోర్టు తీర్పులు వెల్లడించింది.కొన్ని తీర్పుల విషయంలో ఆయనపై విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా రాజకీయ ఒత్తిడి ఉందనే ఆరోపణలు వినిపించాయి.



1 ఆగస్టు 2024 జస్టిస్ డీవై చంద్రచూడ్, సుప్రీంకోర్ట్ ఆఫ్ ఇండియా, సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, అయోధ్యలో రామ మందిరం, ఆర్టికల్ 370, న్యాయ స్వేచ్ఛ

**న్యాయ స్వేచ్ఛ**

నరేంద్ర మోదీ భారతదేశాన్ని ఏక పార్టీ పాలన కిందకు తెచ్చేందుకు, బీజేపీని రక్షించుకోవడానికి, ప్రత్యర్థుల్ని అణచి వేయడానికి కోర్టులను ఆశ్రయించారని విశ్లేషకులు, దౌత్యవేత్తలు ప్రతిపక్షాలు అంగీకరించాయంటూ 2023లో న్యూయార్క్‌టైమ్స్ రాసింది.న్యూయార్క్ టైమ్స్ కథనాన్ని ప్రస్తావిస్తూ, స్టీవెన్ సేకర్ మీరు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న కాలంలో రాజకీయ ఒత్తిడిని ఎదుర్కొన్నారా అని అడిగినప్పుడు జస్టిస్ డీవై చంద్రచూడ్ “ది న్యూయార్క్ టైమ్స్‌లో రాసిందంతా పూర్తిగా అబద్ధం. ఎందుకంటే 2024 ఎన్నికల్లో ఏం జరుగుతుందో అర్థం చేసుకోవడంలో వాళ్లు విఫలం అయ్యారు. 2024 ఎన్నికలు ఒకే దేశం– ఒకే పార్టీ అనే ఆలోచనను భగ్నం చేశాయి. భారత దేశంలోని రాష్ట్రాల్లో ప్రాంతీయ ఆశలు, ఆకాంక్షలే ముఖ్యం. అనేక రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి వచ్చాయి. వాటి పని తీరు అద్భుతంగా ఉంది” అని చెప్పారు.కొన్నేళ్లుగా అనేక మంది ప్రతిపక్ష నాయకులు, పౌర సమాజ కార్యకర్తలు, జర్నలిస్టులను జైళ్లలో పెట్టారు. 2023లో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీకి పరువు నష్టం దావా కేసులో గుజరాత్ కోర్టు శిక్ష విధించింది. దీని వల్ల ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని కోల్పోయే అవకాశం ఏర్పడింది. అయితే తర్వాత సుప్రీంకోర్టు ఈ తీర్పుపై స్టే విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది.రాహుల్ గాంధీ కేసులో సుప్రీంకోర్టు జోక్యంతో న్యాయ వ్యవస్థ మీద రాజకీయ జోక్యం లేదని భావించవచ్చా? అని స్టీవెన్.. జస్టిస్ చంద్రచూడ్‌ను అడిగారు.ఈ ప్రశ్నపై స్పందించిన జస్టిస్ చంద్రచూడ్ “2024లో సుప్రీంకోర్టులో 21,300 బెయిల్ పిటిషన్లు దాఖలయ్యాయి. వాటన్నింటి మీద సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. దీనర్థం ఏంటంటే చట్టం తన పని తాను చేస్తోందని. అమెరికా, బ్రిటన్ లేదా ఆస్ట్రేలియా, ప్రతి దేశానికి తనదైన న్యాయప్రక్రియ ఉంటుంది” అని అన్నారు.“అయితే ఉన్నత న్యాయస్థానాలు, ప్రత్యేకించి సుప్రీంకోర్టులో వ్యక్తిగత స్వేచ్ఛను కాపాడతామని స్పష్టమైన సందేశం ఇచ్చాయి. వివిధ కేసుల్లో తీర్పులు తప్పుగా ఇచ్చారనో, కరెక్టుగా ఇచ్చారనో వేర్వేరు అభిప్రాయాలు ఉండవచ్చు. అయితే దీనిపై పరిష్కారాలు ఉన్నాయి. వాస్తవం ఏంటంటే వ్యక్తిగత స్వేచ్ఛను కాపాడే విషయంలో సుప్రీంకోర్టు ఆఫ్ ఇండియా ముందుంది” అని చంద్రచూడ్ చెప్పారు.

జమ్ముకశ్మీర్‌కు స్వతంత్ర ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ని నరేంద్ర మోదీ ప్రభుత్వం 2019 ఆగస్టు 5న రద్దు చేసింది. ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ 2023లో సుప్రీంకోర్టులో కేసు దాఖలైంది. జస్టిస్ డీవై చంద్రచూడ్ నాయకత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థిస్తూ తీర్పు చెప్పింది.సుప్రీంకోర్టు తీర్పును అనేకమంది న్యాయ నిపుణులు విమర్శించారు. రాజ్యాంగాన్ని రక్షించడంలో జస్టిస్ డీవై చంద్రచూడ్ విఫలమయ్యారని అన్నారు.“ఈ కేసులో ఇచ్చిన తీర్పులో కొంత భాగం నేను రాశాను. ఆర్టికల్ 370ను రాజ్యాంగం రాసినప్పుడే అందులో పొందుపరిచారు. అది కూడా మార్పుగలిగిన నిబంధనలు అనే భాగంలో చేర్చారు. తర్వాత దానికి తాత్కాలిక మార్పుగలిగిన నిబంధనలు అని పేరు పెట్టారు”“కాబట్టి రాజ్యాంగం రాసినప్పుడు ఈ నిబంధన క్రమేపీ అంతరించిపోతుందని భావించారు. ఒక ప్రతిపాదనను అంతరించి పోవడానికి 75 సంవత్సరాలు తక్కువ సమయం అనుకోవాలా?” అని చంద్రచూడ్ అన్నారు.ఆర్టికల్ 370ని రద్దు చేయడమే కాదు, జమ్ముకశ్మీర్‌కు ఉన్న రాష్ట్ర హోదాను తొలగించారు. దాన్ని కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చారు. రాష్ట్ర హోదా పునరుద్ధరణకు గడువు విధించలేదు కదా అని స్టీవెన్ సేకర్ అడిగారు.ఈ ప్రశ్నకు స్పందనగా జస్టిస్ చంద్రచూడ్ “జమ్మూ కశ్మీర్‌లో ప్రజాస్వామ్య ప్రక్రియ స్థాపనకు సుప్రీంకోర్టు 2024 సెప్టెంబర్ 30ని డెడ్‌లైన్‌గా పెట్టింది. 2024 అక్టోబర్‌లో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రకటన వచ్చింది” అని చంద్రచూడ్ చెప్పారు.కాగా.. సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయవాది ప్రశాంత్ భూషణ్, దుష్యంత్ దవే ఈ నిర్ణయాన్ని రాజ్యాంగ విరుద్ధమని అన్నారు.ఈ ఆరోపణలపై స్పందించిన డీవై చంద్రచూడ్.. “చూడండి. ఇప్పుడక్కడ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వం ఉంది. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ కాకుండా మరో పార్టీకి అక్కడ చాలా ప్రశాంతంగా అధికారం దక్కింది. జమ్ముకశ్మీర్‌లో ప్రజాస్వామ్యం విజయవంతమైందని ఇది స్పష్టం చేస్తోంది” అని చంద్రచూడ్ అన్నారు.జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదా రద్దు చేయడంపై స్పందిస్తూ “జమ్ముకశ్మీర్‌ను మూడు కేంద్ర పాలిత ప్రాంతాలుగా మార్చేటప్పుడు.. రాష్ట్ర హోదాను వీలైనంత త్వరగా పునరుద్ధరిస్తామని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అఫిడవిట్లను సుప్రీంకోర్టు ఆమోదించింది” అని చంద్రచూడ్ అన్నారు.అయితే సుప్రీంకోర్టు జమ్ముకశ్మీర్ రాష్ట్ర హోదా పునరుద్ధరణకు ఎలాంటి గడువు నిర్ణయించలేదు. “ఆ కోణంలో చూస్తే సుప్రీంకోర్టు ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వ జవాబుదారీతనాన్ని పరిగణనలోకి తీసుకుంది. మేం రాజ్యాంగ హక్కులను ఉపయోగించుకోలేదనే విమర్శ సరైనది కాదు” అని భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి చెప్పారు.

**మైనార్టీల వ్యవహారాలు**

పౌరసత్వ సవరణ చట్టం పొరుగు దేశాల్లోని హిందువులకు భారత పౌరసత్వం ఇవ్వడం గురించి ప్రస్తావిస్తుంది. అయితే భారత రాజ్యాంగం మాత్రం, జాతి, మతం లాంటి వాటిని పట్టించుకోకుండా అందరినీ సమానంగా చూడాలని చెబుతోంది.పౌరసత్వ సవరణ చట్టంతో భారతదేశంలోని మైనారిటీలను ద్వితీయ శ్రేణి పౌరులుగా పరిగణించవచ్చని అనిపించలేదా?ఈ ప్రశ్నకు సమాధానంగా జస్టిస్ చంద్రచూడ్ మాట్లాడుతూ “బ్రిటన్‌లో కోర్టుకు కూడా అలాంటి చట్టాన్ని రద్దు చేసే హక్కు లేదు. కానీ భారతదేశంలో ఉంది. పౌరసత్వం అంశం ఇప్పటికీ కోర్టులోనే ఉంది” అని చెప్పారు.“నా పదవీకాలంలో రాజ్యాంగ ధర్మాసనం కోసం 62 తీర్పులు రాశాను. సమాఖ్య నిర్మాణం, రాష్ట్రాలకు మరిన్ని హక్కులు అనే అంశంతో పాటు అనేక రాజ్యాంగపరమైన అంశాల గురించి 20 ఏళ్లుగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ కేసులపై మా తీర్పుల ద్వారా రాష్ట్రాలకు మరిన్ని అధికారాలు ఇచ్చాం. అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయానికి మైనారిటీ హోదా ఉండాలా వద్దా అని మేం నిర్ణయించాం. 1968 నాటి సుప్రీంకోర్టు నిర్ణయాన్ని మేము రద్దు చేశాం” అని తెలిపారు.ఆర్టికల్ 370 రద్దు: సుప్రీంకోర్టు తీర్పును ఈ న్యాయ కోవిదులు ఎందుకు తప్పుబడుతున్నారు?

## తెలంగాణ : ఆ బోర్ల నుంచి సలసల కాగే నీరు, 40 ఏళ్లుగా ఈ జలధారలు ఎందుకిలా వస్తున్నాయి

పగిడేరులో బావుల నుంచి ధారగా వస్తోన్న వేడి నీరు



ఎక్కడైనా బావుల నుంచి తాగేందుకు మంచినీళ్లు వస్తాయి. లేదంటే ఉప్పు నీళ్లు వస్తాయి. కానీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పగిలేరు గ్రామంలోని కొన్ని బోరుబావుల నుంచి మాత్రం పొగలు కక్కే వేడి నీళ్లు వస్తున్నాయి.మోటార్లు లేకుండా, ఎవరూ తోడకుండానే సుమారు 40 ఏళ్లుగా 365 రోజులూ ధారగా వేడి నీళ్లు వస్తున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు.“మాది సింగరేణి ప్రభావిత ప్రాంతం. కింద మైన్స్ ఉండటం వల్ల నలభై ఏళ్ల కిందట సింగరేణి వాళ్లు టెస్టింగ్ కోసం బోర్‌వెల్స్ వేశారు. అందులో భాగంగా కొన్ని బోర్‌వెల్స్ వెయ్యి, 2 వేల మీటర్ల లోతున తవ్వితే వేడి నీళ్లు ఉబికి వచ్చాయి. వ్యవసాయానికో, మరొక విధంగానో ఉపయోగపడతాయని వాటిని వదిలేసి వెళ్లిపోయారు. అప్పటి నుంచి 24 గంటలూ నీళ్లు వస్తూనే ఉన్నాయి’ అని గ్రామస్థుడు కోరెం రాంపండు తెలిపారు.“ఆ బోరు ద్వారా వేడి నీళ్లు వాటంతట అవే బయటకు వస్తున్నాయి. కరెంటు, మోటారు, ఆయిల్ ఇంజన్ లేకుండా వాటంతట అవే భూమి నుంచి బయటకు వస్తున్నాయి.

**దాదాపు 60 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతతో..**

“పగిడేరు గ్రామం సమీపంలో దాదాపు నలభై ఏళ్ల కిందట జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా(జీఎస్ఐ) వాళ్లు 8 బోర్లు వేశారు. కిలోమీటరు లోతు వరకు బోర్లు వేశారు. అప్పట్లో ఈ ఏరియాలో జియో థర్మల్ ఎనర్జీ ఉందని కొన్ని సంకేతాలు రావడంతో ఈ బావులు తవ్వారు. తవ్వినప్పటి నుంచి ఆ బోరు బావి నుంచి ప్రెషర్‌తో వేడి నీరు వస్తూనే ఉంది. ఆ వాటర్ 60 డిగ్రీల సెల్సియస్ వేడి ఉంటుంది. ఆ నీటిలో గంధకం (సల్ఫర్) శాతం ఎక్కువగా ఉంటుంది”.

**అక్కడే ఎందుకంటే..**

సహజంగా భూమి లోపలి పొరల్లో ఎక్కువ వేడి ఉంటుంది. పగిడేరులో వేడి నీరు రావడానికి భూమి అంతర్భాగంలో ఎక్కువ పగుళ్లు ఉండటం, ఒకటి రెండు కిలోమీటర్ల లోతులో వేడి నీరు వచ్చే కేంద్రం ఉండటం కారణంగా భావిస్తున్నామని, అందుకే దీన్ని అరుదైన గ్రామంగా భావిస్తున్నామని రాంచందర్ అన్నారు.అయితే, దీనికి ఖచ్చితమైన కారణం ఏంటనే దానిపై ఇంకా పరిశోధనలు, అధ్యయనాలు జరుగుతున్నాయని చెప్పారు.

**ఆ నీళ్లతో పంటలు**

పగిడేరు గ్రామంలోని దాదాపు 200 ఎకరాల పంట భూములను ఆ బోరుబావుల నుంచి వచ్చే వేడి నీటి ద్వారానే సాగు చేసుకుంటున్నామని రైతులు చెబుతున్నారు.బావుల నుంచి వచ్చే వేడి నీటిని ఒకరోజు కుంటల్లో ఆరబెట్టి మరుసటి రోజు పొలాల్లోకి వదిలి సాగు చేస్తున్నామని తెలిపారు.“ఇంతకు ముందు వరి పంట వేయాలంటే నీళ్లకు ఇబ్బంది అయ్యేది. ఉడుకు నీళ్లు పడ్డాకే వాటిని చల్లబరిచి రెండు ఎకరాలు సాగు చేస్తున్నాను. రెండు పంటలు వేస్తున్నాను. అంతకు ముందు ఒక పంటకే నీళ్లకు ఇబ్బంది అయ్యేది. మూడు నాలుగేళ్లుగా సాగు బాగానే ఉంది. ఉడుకు నీళ్లు ఒకరోజు కుంటల్లో ఆర బెట్టిన తర్వాత పొలాలకు పంపిస్తాం.” తెలిపారు.



గతేడాది డిసెంబర్‌లో వచ్చిన భూకంపంతో రెండు బోర్లు ఆగిపోయాయని, మళ్లీ వేడి నీళ్ల బోర్లను తవ్వించాలని గ్రామస్థులు కోరుతున్నారు.“డిసెంబర్ 4వ తేదీన భూకంపం వచ్చినప్పుడు రెండు బోర్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. రైతాంగానికి ఉపయోగపడే బోర్లు పోవడం వల్ల చాలా ఇబ్బందిగా ఉంది. ప్రభుత్వం స్పందించి ఆ బోర్లకు మళ్లీ కేసింగ్ చేసి వాటర్ తెప్పించాలని కోరుకుంటున్నాం” అని రైతు కోరారు.ఆ బోర్లే తమకు జీవనాధారమని, పోయిన బోర్లతో పాటు కొత్త బోర్లు వేయాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.

**బోర్ల వల్ల ఊరికి పేరు**

ఆ బోర్ల వల్ల పగిడేరు ప్రత్యేక గ్రామంగా నిలుస్తోంది. ఇప్పుడు వేడి నీళ్ల బావులను చూసేందుకు పర్యటకులు వస్తున్నారని గ్రామస్థులు చెబుతున్నారు.“ఎక్కడా లేనట్టుగా మా ఊళ్లో బావుల నుంచి వేడి నీరు వస్తుండటంతో మా పగిడేరు ప్రత్యేక గ్రామంగా నిలిచింది. చాలామంది మా ఊరు చూసేందుకు వస్తున్నారు. ఇందుకు చాలా గర్వంగా ఉంది” అని గ్రామ మాజీ సర్పంచ్ తాడి భిక్షం, గ్రామ యువతి కుంజా రేవతిలు బీబీసీ వద్ద ఆనందం వ్యక్తం చేశారు.అయితే, స్థానికులు వేసుకున్న బోర్ల నుంచి మామూలు నీళ్లే వస్తుంటాయని, ఊరిలో 300 అడుగుల లోతు వరకు బోరు వేస్తే చాలని, నీరు ధారాళంగా వస్తుందని గ్రామస్థులు చెబుతున్నారు.



**ఆ వేడి నీళ్లతో కరెంటు**

నిరంతరం బోర్ల నుంచి దాదాపు 55 నుంచి 60 డిగ్రీల సెల్సియస్ వేడితో నీళ్లు వస్తుండటంతో ఆ నీటి నుంచి కరెంటు ఉత్పత్తి చేయాలని సింగరేణి భావిస్తోందని సింగరేణి జీఎం డి.రాంచందర్ చెప్పారు.“థర్మల్ పవర్ ప్లాంట్‌లో కూడా బొగ్గును మండించి, వాటర్‌ను హీట్ చేసి విద్యుత్ ఉత్పత్తి చేస్తాం. అదే విధంగా ఇక్కడ జియో థర్మల్ ఎనర్జీ పొటెన్షియల్ ఉంది కాబట్టి, ఈ నీటి ఉష్ణోగ్రతను ఉపయోగించి మనం కరెంటు ఎందుకు తయారు చేయకూడదు.. అనే కాన్సెప్ట్‌లో సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రాజెక్టు కింద దిల్లీలో శ్రీరామ్ ఇనిస్టిట్యూట్ ఫర్ సైన్స్ అండ్ టెక్నాలజీ వాళ్లకి అప్పగించాం” అని అన్నారు.

**‘5 కేవీ ఉత్పత్తి చేశాం..’**

దిల్లీలోని లేబరేటరీలో 5 కిలోవాట్ ప్లాంట్ తయారు చేసి సక్సెస్ అయ్యారనీ, ఇక్కడ పగిడేరులో కూడా 5 కిలోవాట్ ఎగ్జిబిట్ చేశారని, దీంతో ఇప్పుడు 20 కిలోవాట్ విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో పగిడేరులో జియో థర్మల్ పైలట్ పవర్ ప్రాజెక్టును నెలకొల్పారని సింగరేణి జీఎం రాంచందర్ వెల్లడించారు.“కొన్ని ఇష్యూస్ వస్తున్నాయి. ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వస్తున్నారు. 20 కిలోవాట్ పవర్ ఉత్పత్తి విజయవంతమైతే, ఇండియాలో ఇదే మొదటి ప్రాజెక్టు అవుతుంది” అని ఆయన అన్నారు.జియో థర్మల్ ప్లాంట్ నుంచి విద్యుత్ ఉత్పత్తి అయ్యాక ముందుగా తమ గ్రామంలోని వీధి లైట్లకు ఆ కరెంటును వినియోగించాలని గ్రామస్థులు కోరారు.



# చికెన్ తిన్న తర్వాత ఇవి అసలే తినొద్దు!



**చాలామంది చికెన్ ను ఇష్టంగా తింటారు.** ఇక విపరీతంగా ఎప్పుడు పడితే అప్పుడు చికెన్ తినే వాళ్ళు కూడా ఉన్నారు అంటే ఆశ్చర్యపోనవసరం లేదు. ఆదివారం వచ్చిందంటే కోడి మాంసాన్ని ఒక పట్టు పట్టాల్సిందే అటువంటివారు చికెన్ తో పాటు తినకూడని కొన్ని ఆహారాల గురించి కచ్చితంగా తెలుసుకోవాలి. చికెన్ తో ఇవి తీసుకోకండి

**చికెన్ లేదా నాన్ వెజ్ ఏదైనా తిన్న తర్వాత పొరపాటున కూడా పాలు తాగకూడదు.** పాలు చికెను కలిపి తీసుకుంటే శరీరంలో టాక్సిన్స్ ఏర్పడి మన జీర్ణ ప్రక్రియ దెబ్బతింటుంది. అజీర్ణం, గ్యాస్, ఉబ్బరం, అల్సర్లు, మలబద్ధకం, చర్మ సమస్యలు కడుపు సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. చికెన్ తో పెరుగు తింటున్నారా?

చాలామంది చికెన్ తో పాటు పెరుగును కలుపుకొని తింటూ ఉంటారు. పొరపాటున కూడా చికెన్ తో పెరుగు తినకూడదు . ఇలా చేసిన జీర్ణ సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. ఇక బిర్యానీలో కూడా పెరుగు కలుపుకుని తినేవారు చాలామంది ఉన్నారు. చికెన్ తో పాటు బిర్యానీలో పెరుగు కలుపుకుని తింటే ఆ తర్వాత జీర్ణం కాక ఇబ్బంది పడాల్సి వస్తుంది.

**పండ్ల రసాలు, కూల్ డ్రింక్స్ తాగుతున్నారా?**

చికెన్ తిన్న తర్వాత చాలామంది పండ్లరసాలను, కూల్ డ్రింక్స్ ను తాగుతారు. అయితే అది ఏమాత్రం మంచిది కాదు. చికెన్ తిన్న తర్వాత పండ్ల రసాలు తాగడం వల్ల గ్యాస్ సమస్యలు వస్తాయి. జీర్ణక్రియ మందగిస్తుంది. అందుకే చికెన్ తర్వాత పండ్ల రసాల జోలికి, కూల్ డ్రింక్స్ జోలికి వెళ్లకుండా ఉంటేనే మంచిది.

చికెన్ తిన్నాక ఆలు గడ్డలు తింటున్నారా ?

చాలామంది చికెన్ తిన్న తర్వాత తెలిసో తెలియకో బంగాళదుంపలను తింటే కూడా ఇబ్బంది ఏర్పడుతుంది. **చికెన్ తిన్న తర్వాత ఆలుగడ్డలను పొరపాటున కూడా తినకూడదు.** బంగాళదుంపల్లో కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. చికెన్ తిన్న తర్వాత బంగాళదుంప తింటే అజీర్తి సమస్యలు వస్తాయి. చికెన్ తిన్నాక తేనే తీసుకుంటున్నారా?

**ఇక చికెన్ తిన్న తర్వాత తేనె తీసుకోవడం కూడా మంచిది కాదు** చికెన్ తిన్నాక తేనె తీసుకుంటే కూడా అది జీర్ణ వ్యవస్థను దెబ్బ తీస్తుంది. చికెన్ తో పాటు తేనె తీసుకోవటం ఏ మాత్రం మంచిది కాదు. చికెన్ తినేవాళ్ళు మరీ అతిగా చికెన్ తిన్నా డేంజర్.

ఈ కథనం వైద్య నిపుణుల సలహాలు, ఇంటర్నెట్ లో అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా రూపొందించబడినది. దీనిని ధ్రువీకరించలేదు.

# సడెన్ కార్డియాక్ డెత్ రిస్క్ తగ్గించే చేపలు.. వారానికి 2 సార్లైనా తినాల్సిందే



**ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ చేపల్లో అధికంగా ఉంటాయి.** ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ట్రైగ్లిజరైడ్ స్థాయిలను తగ్గిస్తుంది. ధమనులలో ఫలకం పెరుగుదలను తగ్గిస్తుంది.

అమెరికన్ హార్ట్ అసోసియేషన్ వారానికి కనీసం రెండుసార్లు ఆరోగ్యకరమైన కొవ్వులు కలిగిన చేపలను తినాలని సిఫార్సు చేస్తోంది. అన్ని చేపలు ప్రోటీన్, విటమిన్లు, ఖనిజాలకు మంచి మూలాలు. చేపలలోని ఒమేగా-3, ఇతర పోషకాలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. **తద్వారా గుండె జబ్బులతో మరణించే ప్రమాదాన్ని తగ్గించవచ్చు.**

వారానికి కనీసం రెండుసార్లు చేపలు తినడానికి ప్రయత్నించాలి. ఇటువంటి చేపలలో ముఖ్యంగా ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. ఇలా చేయడం వల్ల ఆకస్మిక కార్డియాక్ డెత్ రిస్క్ తగ్గుతుంది.

అనేక రకాల సీఫుడ్‌లలో ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు తక్కువ మొత్తంలో ఉంటాయి. **కొవ్వు చేపలలో ఒమేగా -3 కొవ్వు ఆమ్లాలు అధికంగా ఉంటాయి.** ఇవి గుండెకు చాలా మేలు చేస్తాయి.

చేపల వినియోగం ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ, కొంతమందికి చేపలు తిన్న తర్వాత అలెర్జీలు, అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి చేపలను ఎక్కువగా తింటే ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాలు పడతాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

## మీ శరీరంలో రోగ నిరోధక శక్తి తగ్గినప్పుడు తరుచుగా ఇలాంటి జబ్బులు వస్తాయి..



**ఎల్లప్పుడు కూడా అందరూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటారు.** అయితే మనము ఎంత ఆరోగ్యంగా ఉన్నామనేది మన రోగనిరోధక శక్తి పైన ఆధారపడి ఉంటుంది. రోగనిరోధక శక్తి వల్ల వ్యాధులతో పోరాడే సామర్థ్యం పెరుగుతుంది.

అయితే కొంతమందిలో తరచుగా కొన్ని రకాలైనటువంటి జబ్బులు వస్తూ ఉంటాయి. ముఖ్యంగా జలుబు దగ్గు జ్వరం వంటివి తరచుగా ఇబ్బంది పెడుతూ ఉంటాయి. అయితే ఇవి రాకుండా ఉండడానికి రోగనిరోధక వ్యవస్థ మన్నే రక్షిస్తూ ఉంటుంది. **కొన్నిసార్లు రోగినిరోధక శక్తి చాలా తీవ్రమైన వ్యాధులతో కూడా పోరాడడానికి మనకు సహాయపడుతుంది.**

అయితే వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉందని తెలుసుకోవడానికి ముందుగా మన శరీరంలో ఎటువంటి సంకేతాలు వస్తాయో తెలుసుకుందాం.. జలుబు దగ్గు- చాలామందిలో తరచుగా జలుబు, దగ్గు వంటి సమస్యలు వస్తూ ఉంటాయి. అవి నయం కావడానికి ఎక్కువ సమయం తీసుకుంటాయి. దీనివల్ల మన రోగనిరోధక శక్తి బలహీ ఉందని చెప్పడానికి ఇది ఒక సంకేతం.

కొంతమందిలో సంవత్సరానికి 3 నుండి 4 సార్లు జలుబు దగ్గు వస్తున్నట్లయితే అది రోగనిరోధక వ్యవస్థ బలహీనంగా ఉందని చెప్పే తీవ్రమైన అనారోగ్య సమస్యగా మనము పరిగణించవచ్చు. గాయాలు త్వరగా మానవు- తక్కువగా ఉన్న వారిలో ఏదైనా గాయమైనప్పుడు అది మానడానికి చాలా సమయం పడుతుంది. అటువంటి అప్పుడు వీరిలో రోగనిరోధక శక్తి బలహీనంగా ఉందని చెప్పవచ్చు..

**మహిళల్లో అవాంఛిత రోమాలు రావడానికి కారణాలేంటి తెలుసుకుందాం.**


తరచుగా ఇన్ఫెక్షన్లు- రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నప్పుడు చిన్న చిన్న ఇన్ఫెక్షన్లు కూడా ఇబ్బంది పడుతూ ఉంటాయి.

ముఖ్యంగా వాతావరణంలో ఏ చిన్న మార్పు వచ్చినప్పుడు కూడా వీరిలో అనేక రకాలైనటువంటి ఇన్ఫెక్షన్లు వస్తాయి. ముఖ్యంగా చెవి ఇన్ఫెక్షన్, సైనస్ ఇన్ఫెక్షన్ ,యూరిన్ ఇన్ఫెక్షన్ల వంటి రకరకాల ఇన్ఫెక్షన్లు తరచుగా వీరిని ఇబ్బంది పెడుతూ ఉంటాయి.. బలహీనత- కొన్నిసార్లు మనకు ఆహారం బాగా తిన్నప్పటి కూడా ఎటువంటి అనారోగ్య సమస్యలు లేనప్పుడు కూడా బలహీనంగా ఉంటారు. విశ్రాంతి తీసుకున్నప్పటికీ కూడా ఎక్కువగా అలసట బలహీనతగా అనిపిస్తుంది.

**అటువంటి అప్పుడు వారిలో రోగనిరోధక వ్యవస్థ బలహీనంగా ఉందని చెప్పడానికి సంకేతం.** రోగనిరోధక శక్తిని పెంచుకోవడం ఎలా- మనం అనేక రకాల జబ్బుల నుండి ఇన్ఫెక్షన్ల నుండి కాపాడడానికి రోగ నిరోధక వ్యవస్థను పెంచుకోవడం చాలా ముఖ్యం. దీనికోసం మనం పోషకాహారాన్ని తీసుకోవాలి ఇందులో కూం గాయలు పండ్లు పాల ఉత్పత్తులు ఉండేలా చూసుకోవాలి. శరీరానికి తగినంత విశ్రాంతిని ఇవ్వాలి ముఖ్యంగా వ్యాయామం కూడా చాలా అవసరం విటమిన్ సి తీసుకోవడం వల్ల కూడా రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

**ధూమపానం మద్యపానం వంటివి కూడా మానివేయడం వల్ల రోగ నిరోధక వ్యవస్థ బలపడుతుంది.** పైన పేర్కొన్న సమాచారం వైద్య సలహా కాదు. పై సమాచారానికి ఎలాంటి శాస్త్రీయ రుజువులు లేవు. ఈ సమాచారాన్ని లేటెస్ట్ లీ ధృవీకరించడం లేదు. మీకు ఏదైనా అనారోగ్యం తలెత్తితే వెంటనే సర్టిఫైడ్ డాక్టర్ ను సంప్రదించండి

## 2024 10 లక్షల లోపు బెస్ట్ ఎలక్ట్రిక్ కార్లు ఇవే.. ఫుల్ ఛార్జింగ్‌పై 365 కిలోమీటర్ల ప్రయాణం!




దేశంలో పెట్రో, డీజిల్ ధరలు పెరిగిన విషయం తెలిసిందే. వాహనదారులకు ఇది పెను భారంగా మారింది. దీంతో ప్రత్యామ్నాయంగా ఎలక్ట్రిక్ వాహనాలపై ఆసక్తి కనబర్చుతున్నారు.

రోజురోజుకు ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు సంఖ్య పెరుగుతోంది. ప్రస్తుత పండుగ సీజన్ కాబట్టి చాలామంది కొత్త ఎలక్ట్రిక్ కారును కొనుగోలు చేయాలని ప్లాన్ చేస్తుంటారు. అయితే బడ్జెట్ రూ.10 లక్షల వరకు మాత్రమే ఉంటే.. ఈ కార్లు బెస్ట్ ఆప్షన్ అని చెప్పొచ్చు.

టాటా మోటార్స్ కంపెనీకి చెందిన టాటా టియాగో ఎలక్ట్రిక్ కారు ధర రూ.7 లక్షల 99 వేల (ఎక్స్‌షోరూం) నుండి ప్రారంభమవుతుంది. టాప్ వేరియంట్ ధర రూ.11 లక్షల 49 వేలు (ఎక్స్‌షోరూం). ఈ కారు ఫుల్ ఛార్జింగ్‌పై 275 కిలోమీటర్ల వరకు ప్రయాణం చేయొచ్చు. 0 నుండి 60కి స్పీడ్ చేరుకోవడానికి 5.7 సెకన్లు పడుతుంది. చైనాకు చెందిన ఆటోమొబైల్ కంపెనీ ఎంజీ మోటార్‌కు చెందిన ఎలక్ట్రిక్ కారువిండ్‌సోర్ ఈవీ. ఈ కారు ధర రూ.9.90 లక్షల (ఎక్స్‌షోరూం) నుంచి ప్రారంభమవుతుంది. ఒక్కసారి ఛార్జింగ్ చేస్తే సుమారు 331 కిలోమీటర్లు ప్రయాణించగలదు. ఈ కారులో సింగల్ ఎలక్ట్రిక్ మోటార్‌ను అమర్చారు. ఇది 38 కిలోవాట్స్ బ్యాటరీ ప్యాక్ ఆధారంగా పనిచేస్తుంది. అక్టోబర్ 12 నుంచి డెలివరీలు మొదలయ్యాయి. టాటా పంచ్ ప్రారంభ ధర రూ.9,99,000 (ఎక్స్‌షోరూం) నుండి ప్రారంభమవుతుంది. టాప్ వేరియంట్ ధర రూ.14,29,000 (ఎక్స్‌షోరూం)గా ఉంది. ఒకసారి పూర్తిగా ఛార్జ్ చేస్తే 365 కిలోమీటర్ల వరకు డ్రైవింగ్ చేయొచ్చు. ఈ కారు 0 నుండి 100 వరకు వేగవంతం కావడానికి 9.5 సెకన్లు పడుతుంది. రోహిత్‌ను తప్పుపట్టలేం.. ఓటమిలో వారి పాత్ర కూడా ఉంది: కివీస్ మాజీ పేసర్

ఎంజీ కామెట్ ధర రూ.6,99,000 (ఎక్స్‌షోరూం) నుండి మొదలవుతుంది. ఇందులో 17.3 లిథియం ఐయాన్ బ్యాటరీని ఇచ్చారు. సింగిల్ ఛార్జ్‌తో 230 కిలోమీటర్లు వెళ్లొచ్చు. 0-100 శాతం ఛార్జింగ్‌కు 7 గంటల సమయం పడుతుంది. వెయ్యి కిలోమీటర్ల ప్రయాణానికి కేవలం రూ.519 మాత్రమే అవుతుందని కంపెనీ చెబుతోంది.

## షుగర్ ఉన్న వాళ్లు వీటి జోలికి వెళ్లకపోతే బెటర్.. కాదంటే మాత్రం రిస్క్ లో పడినట్టే..!




**డైయాబెటిస్ అదే షుగర్ వ్యాహి అనేది ఇప్పుడు చాలా సాధారణమైన వ్యాధిగా మారింది.** ప్రస్తుతం దేశంలో ప్రతి పది మందిలో ఒకరిద్దరికి షుగర్ వ్యాధి ఉంది. ఇది తీవ్రమైన అనారోగ్య సమస్యే అయినా కూడా దీన్ని చాలా తేలికగా తీసుకుంటున్నారు.

షుగర్ ఉన్న వారికి ఏం తిన్నా కూడా రక్తంలో చక్కెరను ఏర్పాటు చేస్తుంది. మధుమేహం రెండు రకాలుగా ఉంటాయి. టైప్ 1, టై 2.. షుగర్ లక్షణాలను బట్టి వారికి టెస్ట్ చేస్తే అది ఏ కేటగిరి అన్నది తెలుస్తుంది. ముఖ్యంగా షుగర్ ఉన్న వారికి ఎప్పుడూ యూరిన్ నడుస్తుంది. అలసటగా ఉంటుంది. దృష్టి లోపం ఉంటుంది.

షుగర్ ఉన్న వారు ఎలాంటి ఆహారం తీసుకోవాలి. పోషకాహార నిపుణుడు నమామి అగర్వాల్ కొన్ని సలహాలు ఇచ్చారు. **ఏ పండ్లు తింటే షుగర్ సమస్య పెరుగుతునందో వెల్లడించారు.** షుగర్ ఉన్న వారు అరటిపండు, ద్రాక్ష, సీతాఫలం, డ్రైఫ్రూట్స్ తినకూడదు. అరటిపండులో ఎక్కువ కార్బోహైడ్రేట్లు అంతకు మిచి చక్కెర స్థాఇ ఎక్కువగా ఉంటాయి. దీని వల్ల సుగరు ఉన్న వారు ఇది తింటే రక్తంలో చక్కెరను వేగంగా పెంచుతుంది. అందుకే డయాబెటిక్ రోగులు అరటిపండ్లను దూరం పెట్టాలని చెబుతుంటారు.

ద్రాక్షలో మ్యాచురల్ షుగర్స్..

ద్రాక్షలో మ్యాచురల్ షుగర్స్ ఉంటాయి. దీనిలో గ్లైసెమిక్ చాలా ఎక్కువగా ఉంటుంది. దానివ్ వల్లే రక్తంలో చక్కెర థాయిని పెంచుతుంది. అందుకే డయాబెటిక్ రోగులు దీన్ని దూరంగా ఉండటం మంచిదని వైద్యులు చెబుతున్నారు. షుగర్ వ్యాధిగ్రస్తులు సీతాఫలం కూడా తినకూడదు. సీతాఫలం శరీరంలో ఇన్సులిన్ ని పాడు చేస్తుంది. ఇది కూడా రక్తంలో చక్కెర స్థాయి విపరీతంగా పెంచుతుని. అందుకే ఈ పండుకి సాధ్యమైనంత దూరంగా ఉండాలి.

**షుగర్ ఉన్న వాళ్లు వీటి జోలికి వెళ్లకపోతే బెటర్.. కాదంటే మాత్రం రిస్క్ లో పడినట్టే..!**

ఇక ఖర్జూరం, ఎండు ద్రాక్ష, అత్తిపండ్ల లాంటి డ్రై ఫ్రూట్స్ లో అధిక చక్కెర ఉంటుంది. అందుకే షుగర్ వ్యాధి ఉన్న వారు తినకూడదు. దాని బదులుగా మఖానా తింటే బెటర్. ఏదైనా పండు తినే ముందు డాక్టర్ లేదా డైటీషియన్ సలహా తీసుకోవడం మంచిది.

# రోజూ ఈ టైంలో 15 నిమిషాల పాటు ఎండలో నిలబడితే సమృద్ధిగా విటమిన్ డీ!

**ఇంటర్నెట్ డెస్క్: శరీరానికి విటమిన్ డీ ఎంతో అవసరం.**

కాల్షియం గ్రహించేందుకు, ఎముకల దృఢత్వానికి విటమిన్ డీ అవసరం. ఇది కండరాలు, నాడుల పనితీరును కూడా మెరుగుపరుస్తుంది.

అయితే, ఇటీవల కాలంలో అనేక మంది ఇళ్లు, ఆఫీసులకే పరిమితం అవుతుండటంతో విటమిన్ డీ లోపం తలెత్తుతోంది. ఫలితంగా దీర్ఘకాలిక వ్యాధుల బారినపడుతున్నారు విటమిన్

**డీ లోపం ఉన్న వాళ్లను అనేక శారీరక సమస్యలు వేధిస్తాయి.**

నిత్యం నీరసంగా ఉన్నట్టు అనిపిస్తుంది. ఒళ్లు నొప్పులు, కీళ్ల నొప్పులు బాధ పెడతాయి. శారీరక శ్రమ లేని సందర్భాల్లో కూడా ఒళ్లంతా నొప్పులుగా, నీరసంగా అనిపిస్తోందంటే విటమిన్ డీ లోపం ఉన్నట్టు సందేహించాలని నిపుణులు చెబుతున్నారు.


ఇక విటమిన్ డీ లోపం సుదీర్ఘకాలం పాటు కొనసాగితే అనేక సమస్యలు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి వారిలో ఒస్టియోపోరోసిస్ వ్యాధి తలెత్తుతుంది. ఎముకలు బోలుగా మారి త్వరగా విరిగిపోతాయి. ఎండ తగలని వారికి విటమిన్ డీ లోపం తలెత్తే అవకాశం అధికంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

ఎక్కువ సేపు ఇళ్లల్లో గడిపే వృద్ధులు, లేదా దీర్ఘకాలిక రోగాలతో ఇంటికే పరిమితమైన వారికి విటమిన్ డీ లోపం తలెత్తే అవకాశం అధికం. ఇక ముదురు మేని ఛాయ ఉన్న వారి శరీరంలో విటమిన్ డీ తక్కువగానే తయారవుతుందట. ఇలాంటి వారి చర్మంలో మెలనిన్ అనే పిగ్మెంట్ అధికంగా ఉండటంతో సూర్యరశ్మి తగిలినా కూడా ఆశించిన స్థాయిలో విటమిన్ డీ తయారు కాదట. ఇలాంటి వారు కచ్చితంగా నెలకోసారి విటమిన్ డీ సప్లిమెంట్లు తీసుకుంటే ఎముకల దృఢత్వానికి నిలుపుకోవచ్చని వైద్యులు చెబుతున్నారు.

**ఎండలో నిలబడితే విటమిన్ డీ లోపం చాలా వరకూ తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు.**

ముఖ్యంగా ఉదయం 8 నుంచి 11 గంటల మధ్య కాలం ఇందుకు సరైనదని అంటున్నారు. ఈ సమయంలో కేవలం 15 నిమిషాలు ఎండలో నిలబడితే శరీరానికి తగినంత విటమిన్ డీ లభిస్తుందట. అయితే, స్లీవ్ లెస్ డ్రెస్ షార్ట్స్ వేసుకుని నిలబడి మంచి ఫలితం ఉంటుందని వైద్యులు సూచిస్తున్నారు.

## మీరు ఈ కూరగాయల నీటిని తాగితే, కొవ్వు కాలేయ సమస్య నుండి బయటపడండిజీ తీవ్రమైన సమస్యలను కూడా పరిష్కరిస్తుంది !



**ఫ్యాటీ లివర్‌కు పాలకూర నీరు ఎలా పని చేస్తుంది?:** ఫ్యాటీ లివర్ అనేది ప్రస్తుత రోజుల్లో చాలా మంది ఎదుర్కొంటున్న సమస్య. కొవ్వు లిపిడ్లు దాని రోగులలో కాలేయంలో పేరుకుపోతాయి మరియు తరువాత కాలేయ పనితీరును నెమ్మదిస్తుంది.

**ఊబకాయం మరియు మధుమేహంతో బాధపడుతున్న రోగులు ఈ సమస్యకు ఎక్కువగా గురవుతారు.** ఆయిల్, ఫ్రక్టోజ్ మరియు క్యాలరీలు అధికంగా ఉండే ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల ఫ్యాటీ లివర్‌కు దారి తీస్తుంది.

అటువంటి పరిస్థితిలో దానిని నియంత్రించడం మీ ఇష్టం

జీవనశైలి మెరుగుపరచాలి మరియు ఆహారం కూడా మార్చాలి. పచ్చి కూరగాయలు, ముఖ్యంగా పాలకూరను ఆహారంలో చేర్చుకోవడం ద్వారా దీన్ని నియంత్రించుకోవచ్చు. నిజానికి పాలకూర నీళ్లలో ప్రొటీన్లతో పాటు ఐరన్, విటమిన్ ఎ ఉంటాయి. అంతేకాకుండా ఇది క్లెన్సర్‌గా కూడా పనిచేస్తుంది మరియు దాని భేదిమందు లక్షణాల వల్ల అనేక విధాలుగా ప్రయోజనకరంగా ఉంటుంది. కాబట్టి కాలేయానికి పాలకూర నీటిని తాగడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకోండి.

**కొవ్వు కాలేయానికి పాలకూర నీరు ఎలా పని చేస్తుంది?**

కాలేయంలో నిల్వ ఉన్న కొవ్వును కరిగించడానికి పాలకూర నీరు సహాయపడుతుంది. ఇది మీ కాలేయం యొక్క పనితీరును వేగవంతం చేస్తుంది, ఇది శరీరం యొక్క మిగిలిన విధులను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. నిజానికి పాలకూర నీరు కాలేయ కణాలలోకి వెళ్లి వాటిని బయటకు పంపుతుంది. అప్పుడు దాని వేడి కొవ్వు లిపిడ్లను కరిగించడంలో సహాయపడుతుంది. ఈ విధంగా ఇది కాలేయ నిర్విషీకరణ ఏజెంట్‌గా పనిచేస్తుంది.

**పాలకూర నీరు ఎలా తాగాలి?**

కొవ్వు కాలేయం కోసం పాలకూర నీరు త్రాగడానికి సరైన మార్గం బచ్చలికూర నీటిని తీసుకొని దానికి కొద్దిగా నల్ల ఉప్పు కలపడం. తర్వాత కొద్దిగా మరిగించి ఈ నీటిని తాగాలి. ఈ నీటిని వేడి చేసిన తర్వాతే తాగాలి. అప్పుడే అది మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ నీటిని ఉదయం ఖాళీ కడుపుతో త్రాగాలి. ఎందుకంటే ఈ సమయంలో ఇది మరింత ప్రభావవంతంగా ఉంటుంది.

**ఈ సమస్యలను తగ్గిస్తుంది**

పాలకూర నీరు మీ పొట్టకు చాలా మేలు చేస్తుంది. మలబద్ధకం మరియు ప్రేగు సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. రక్తహీనతను నిరోధించే ఐరన్ మరియు కంటి చూపును మెరుగుపరిచే విటమిన్ ఎ కూడా ఇందులో ఉంటుంది.

# రోగాలన్నీ మటుమాయం చేసే పవరున్న చెట్టు.. సంపూర్ణ ఆరోగ్య ప్రదాయిని



**దీన్ని మారేడు అంటారు. ఇది నీటిని శుద్ధి చేస్తుంది.** కీళ్ల సంబంధ వ్యాధులను, విరేచనాలను తగ్గిస్తుంది. రోగనిరోధకశక్తిని పెంచుతుంది. జీర్ణక్రియను వృద్ధిచేస్తుంది.

**శరీర దుర్వాసనను తగ్గిస్తుంది.** అనేక ఔషధాల తయారీలో ఉపయోగపడుతుంది. సూక్ష్మక్రిమి సంహారిణిగా బాగా పని చేస్తుంది. మారేడు దళము గాలిని, నీటిని దోష రహితము చేస్తుంది. మారేడు పండ్లు, కాయలు, బెరడు, వేళ్ళు, ఆకులు, పూవులు అన్నీ కూడా ఔషధములుగా ఉపయోగపడతాయి. అతిసార వ్యాధికి దీని పండ్ల రసాయనం చాలా మంచి మందు. ఆయుర్వేదములో వాడు దశమూలములలో దీని వేరు ఒకటి. మొలలకు ఇది మంచి ఔషధము. మెంతిపొడితో కలిపి తీసుకుంటే మంచి రిజల్ట్స్ ఉంటాయి. దీని ఆకుల రసము షుగర్ వ్యాధి నివారణకు చాలా మంచిది.

మారేడు పండ్ల వాసన చాలా ఆహ్లాదకరంగా ఉంటుంది. **దీనిని శరీరానికి చల్లదనాన్నిచ్చే గుణం ఉంది.** అలాగే విరేచనకారిగా కూడ పనిచేస్తుంది. సగం పండిన పండు జీర్ణ శక్తిని పెంచుతుంది. బాగా పండిన పండులోని గుజ్జు రోజూ తింటే దీర్ఘకాలికంగా మలబద్ధ సమస్యతో సతమతమయ్యే వారికి ఎంతో ఉపయోగపడుతుంది. మారేడు గుజ్జుని పాలు, పంచదారతో కలిపి తీసుకుంటే వేసవి పానీయంగా కూడా బావుంటుంది. ప్రేగులను శుభ్రపరచడమే కాకుండా, వాటిని శక్తివంతంగా కూడా తయారుచేస్తుంది. మారేడులో ఉన్న విచిత్రం ఏమిటంటే బాగా పండిన పండు విరేచనకారిగా ఉపయోగపడితే, సగంపండిన పండు విరేచనాలు ఆగటానికి ఉపయోగపడుతుంది. జిగురు విరేచనాలవుతున్నా సగం పండిన మారేడు పండు ఎంతో ఉపకరిస్తుంది. విరేచనాలు తగ్గడానికి గుజ్జుగా కంటే ఎండబెట్టి, పొడుము గా చేసినది బాగా ఉపకరిస్తుంది.

**మారేడు ఆకుల కషాయాన్ని కాచుకుని తాగితే హైపవర్ ఎసిడిటీ లాంటి గ్యాస్టిక్ సమస్యలు తగ్గుతాయి.** మారేడు ఆకుల కషాయాన్ని నువ్వుల నూనెతో కలిపి కాచి, దానిని తలస్నానానికి ముందుగా రాసుకుంటే తలస్నానం చేసిన తర్వాత జలుబు, తుమ్ములు వచ్చేవారికి బాగా ఉపయోగపడుతుంది. బిల్వ ఆకులు జ్వరాన్ని తగ్గిస్తాయి. బిల్వ ఆకుల కషాయము తీసి అవసరము మేరకు కొంచం తేనె చుక్కలు కలిపి తాగితే జ్వరము తగ్గుతుంది. కడుపు లోను, పేగులలోని పుండ్లు తగ్గించే శక్తి బిల్వ ఆకులకు, ఫలాలకు ఉన్నది. మలేరియాను తగ్గించే గుణము బిల్వ ఆకులకు , ఫలాలకు ఉన్నది. బిల్వ ఫలం నుండి రసం తీసి దానికి కొద్దిగా అల్లం రసం కలిపి తాగితే రక్తసంబంధిత ఇబ్బందులనుండి ఉపశమనం కలుగుతుంది. బిల్వ వేరు, బెరడు, ఆకులను ముద్దగా నూరి గాయాల మీద అద్దితే త్వరగా మానుతాయి. క్రిమి, కీటకాల విషానికి విరుగుడుగా పనిచేస్తుంది.

(నోట్: ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. నిపుణుల సలహాలు, సూచనల మేరకు అందించడం జరిగింది. ఏవైనా సందేహాలు ఉంటే నిపుణులను సంప్రదించాలని సూచిస్తున్నాము.

# వాలెంటైన్స్ డే స్పెషల్
## బంగారు ధరలు ఎలా ఉన్నాయంటే



దేశంలో బంగారం, వెండి ధరలు పెరిగాయి. గురువారం 10 గ్రాముల? బంగారం ధర రూ.88,530 ఉండగా, శుక్రవారం నాటికి రూ.140 పెరిగి రూ.88,670కు చేరుకుంది. గురువారం కిలో వెండి ధర రూ.98,290 ఉండగా, శుక్రవారం నాటికి రూ.752 పెరిగి రూ.99,042కు చేరింది.

హైదరాబాద్‌లో పది గ్రాముల బంగారం ధర రూ.88,670గా ఉంది. కిలో వెండి ధర రూ.99,042గా ఉంది.

విజయవాడలో పది గ్రాముల పసిడి ధర రూ.88,670గా ఉంది. కిలో వెండి ధర రూ.99,042గా ఉంది.

విశాఖపట్నంలో 10 గ్రాముల పుత్తడి ధర రూ.88,670గా ఉంది. కిలో వెండి ధర రూ.99,042గా ఉంది.

ప్రొద్దుటూరులో 10 గ్రాముల పసిడి ధర రూ.88,670గా ఉంది. కిలో వెండి ధర రూ.99,042గా ఉంది.

స్పాట్ గోల్డ్ ధర?

అంతర్జాతీయ మార్కెట్లోనూ గోల్డ్?, సిల్వర్ రేట్లు పెరిగాయి. గురువారం ఔన్స్ గోల్డ్ ధర 2,915 డాలర్లు ఉండగా, శుక్రవారం నాటికి 11 డాలర్లు పెరిగి 2,926 డాలర్లకు చేరుకుంది. ప్రస్తుతం ఔన్స్? సిల్వర్? ధర 32.42 డాలర్లుగా ఉంది.

# రూ.50వేలతో బిజినెస్ ప్లాన్స్

**ఈ టాప్ 10 ఐడియాస్‌తో ప్రాఫిట్స్!**



చాలామందికి వ్యాపారం చేయాలనే ఆసక్తి ఉంటుంది. అయితే అది ఆషామాషీ విషయమేం కాదు. ఎందుకంటే బిజినెస్ కోసం పెట్టుబడి కావాలి. తగినంత డబ్బు లేక ఎంతోమంది వ్యాపారాన్ని ప్రారంభించరు. తమ బిజినెస్ ఐడియాను ఆలోచన దశలోనే సమాధి చేస్తుంటారు. బ్యాంకు రుణాలు, వివిధ ప్రభుత్వ పథకాల ద్వారా ఆర్థిక సహకారాన్ని పొందొచ్చనే అవగాహన లేక నైరాశ్యానికి గురవుతుంటారు. అలాంటి వాళ్లంతా వీలైనంత తక్కువ పెట్టుబడితో, గరిష్ఠంగా రూ.50వేలతో చేయగలిగిన వ్యాపారాల గురించి తప్పక తెలుసుకోవాలి. ఆ వివరాలు చూద్దాం.

**హోం మేడ్ ఫుడ్ సర్వీసులు**

రుచికరమైన వంటకాలు, పిండి వంటలను తయారు చేసే నైపుణ్యం ఉన్నవాళ్లు 'హోం మేడ్ ఫుడ్ సర్వీసులు' ప్రారంభించవచ్చు. అల్పాహారం (టిఫిన్), పిండి వంటలు తయారు చేసి ప్రముఖ హోటళ్లకు సప్లై చేయొచ్చు. లేదంటే ఏదైనా బిజీ సెంటర్‌కు సమీపంలో స్వయంగా ఫుడ్ స్టాల్‌ను నడపొచ్చు. వంటపాత్రలు, వంటగ్యాస్, తయారీ మెటీరియల్‌ను సమకూర్చుకోవాలి. అరటి ఆకుల్లో ఫుడ్ ఐటమ్స్‌ను సర్వ్ చేస్తే ఆహార ప్రియులు చాలా ఇంప్రెస్ అవుతారు. రుచికరంగా, పరిశుభ్రంగా వంటకాలు ఉంటే అనతికాలంలో మంచి పేరును సంపాదించొచ్చు.

**కుకింగ్ క్లాసులు**

మీరు ఇంట్లోనే కుకింగ్ క్లాసులు మొదలుపెట్టొచ్చు. సంప్రదాయ వంటకాలు, పిండి వంటలు, చాక్లెట్స్, కేకుల తయారీని నేర్పించవచ్చు. ఔత్సాహికులు వచ్చి నేర్చుకుంటారు.

**డే కేర్ సెంటర్**

పిల్లలతో గడపడం అంటే మీకు ఇష్టమా ? అయితే మీరు డే కేర్ సెంటర్‌ను తెరవొచ్చు. దీనికి తక్కువ పెట్టుబడే అవుతుంది. పిల్లలను జాగ్రత్తగా చూసుకొని, వారికి కనీస విద్యాబుద్ధులు నేర్పించగలిగితే చాలు. మీ క్రెడిబులిటీ పెరుగుతుంది. ఫలితంగా క్రమంగా క్లయింట్లు పెరుగుతారు.

**కోచింగ్ క్లాసులు**

మీరు టీచింగ్ చేయగలరా? అయితే కోచింగ్ క్లాసులు చెప్పండి. ఏదైనా చిన్నపాటి గది, కూర్చోవడానికి బల్లలు, బ్లాక్ బోర్డు, మార్కర్ పెన్ వంటివి సమకూర్చుకుంటే సరిపోతుంది. కరోనా సంక్షోభ కాలం తర్వాత మన దేశంలో ఆన్‌లైన్ క్లాసులకు డిమాండ్ పెరిగింది. అందుకోసం మీకు ల్యాప్‌టాప్, ఇంటర్నెట్ కనెక్షన్ ఉండాలి.

**ఫ్రీలాన్స్ రైటింగ్**

మీరు ఏదైనా ఒక విషయాన్ని వివరంగా, సులభంగా రాయగలరా ? అయితే ఫ్రీలాన్స్ రైటర్‌గా మంచి పేరు, ఆదాయం సంపాదించొచ్చు. సొంతంగా ఆన్‌లైన్‌లో ఒక బ్లాగ్ లేదా వెబ్‌సైటును నడపొచ్చు. మీకు ల్యాప్‌టాప్, ఇంటర్నెట్ కనెక్షన్ ఉండాలి. నిత్యం రాసేందుకు సిద్ధంగా ఉంటే, ఇది మీకు మంచి కెరీర్ ఆప్షన్ అవుతుంది.

**వ్లాగింగ్**

మీకు మాట్లాడటం, ఏదైనా విషయం గురించి అర్థమయ్యేలా వివరించడం ఇష్టమా? అయితే వ్లాగింగ్ చేసేయండి. మంచి స్మార్ట్ ఫోన్, కెమెరా ఉంటే సరిపోతుంది. యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్ వంటి ప్రఖ్యాత వేదికల్లో మీ వ్లాగ్‌లను పబ్లిష్ చేయొచ్చు. మీకు ఒక్కసారి మానిటైజేషన్ లభిస్తే, ప్రతినెలా కొంత ఆదాయం వస్తుంది. ఇందుకు అదనంగా యాడ్స్, స్పాన్సర్‌షిప్‌ల ద్వారా సంపాదన సమకూరుతుంది.

**అఫిలియేట్ మార్కెటింగ్**

ఈ-కామర్స్ ఇప్పుడు రెక్కలు తొడిగింది. జనం పెద్దసంఖ్యలో ఆన్‌లైన్ షాపింగ్ చేస్తున్నారు. ఈ మార్పును బిజినెస్‌గా మార్చుకోవాలని భావించే వారు అఫిలియేట్ మార్కెటింగ్ చేయాలి. కొన్ని ప్రఖ్యాత ప్రొడక్ట్స్‌ను ఆన్‌లైన్‌లో ప్రమోట్ చేసి, వాటి సేల్స్ జరిగినప్పుడల్లా ఆకర్షణీయమైన కమీషన్లను అందుకోవచ్చు. ఇందుకోసం ల్యాప్‌టాప్, ఇంటర్నెట్ కనెక్షన్ అవసరం. అమెజాన్ వంటి సంస్థలు ఆన్‌లైన్‌లో విక్రయించే ఉత్పత్తులను అఫిలియేట్ మార్కెటింగ్ చేయొచ్చు. ఇది పార్ట్ టైంగా చేస్తే బెటర్.

**వర్చువల్ ఫిట్‌నెస్ ట్రైనర్**

మీకు ఫిట్‌నెస్, యోగా, మెడిటేషన్ వంటి వాటిలో అనుభవం ఉందా? అయితే ఆన్‌లైన్‌లో ఫిట్‌నెస్ ట్రైనర్‌గా మారండి. ఇందుకోసం ల్యాప్‌టాప్, స్మార్ట్ ఫోన్, ఇంటర్నెట్ కనెక్షన్ ఉంటే సరిపోతుంది.

**ఆర్గానిక్ ఫామింగ్**

సేంద్రియ పంటలకు డిమాండ్ పెరుగుతోంది. రసాయనాలు లేకుండా సాగు చేయడం వల్ల సేంద్రియ పంటలు, ఆహార ఉత్పత్తులను తినేందుకు జనం ఆసక్తిని కనబరుస్తున్నారు. సేంద్రియ పద్ధతుల్లో సాగు చేసే కూరగాయలు, మూలికలు, పండ్లకు భారీ గిరాకీ ఉంది. ఉన్నత వర్గాల వారు వీటి కోసం ఎంత రేటైనా పెట్టేందుకు రెడీ అవుతున్నారు. ఇంటి పైకప్పుపై, పెరటిలోనూ సేంద్రియ సాగు చేయొచ్చు.

**బీమా ఏజెంట్**

మీకు ఒకవేళ మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ ఉంటే బీమా ఏజెంట్ కావొచ్చు. బీమా పాలసీలను విక్రయించడం ద్వారా ఆకర్షణీయమైన కమీషన్లను సంపాదించొచ్చు.

**డ్రాప్ షిప్పింగ్**

ఇన్వెంటరీ (స్టాక్)తో సంబంధం లేకుండా ఆన్‌లైన్‌లో ఉత్పత్తులను విక్రయించే వెసులుబాటు డ్రాప్ షిప్పింగ్‌లో ఉంటుంది. డ్రాప్ షిప్పింగ్ చేసేవారు ఆన్‌లైన్‌లో వస్తువులు/ఉత్పత్తులు కొనేవారికి, సప్లై చేసే వారికి మధ్యవర్తులుగా ఉంటారు. కస్టమర్ల నుంచి మీకు ఆర్డర్లు వస్తాయి. ఆ వివరాలను మీరు సప్లయర్లకు పంపుతారు. సప్లయర్లు నేరుగా ఆ వస్తువు లేదా ఉత్పత్తిని కస్టమర్లకు డెలివరీ చేస్తారు. అంటే స్టాక్‌ను నిల్వ చేయడం, డెలివరీ చేయడం వంటి పనులన్నీ మీకు తప్పుతాయి.

# ఉద్యోగులకు గుడ్ న్యూస్!

**ఈ ఏడాది 30-40% పెరగనున్న జీతాలు**

**ఆ రంగాల వారికి అత్యధిక హైక్!**




ఈ ఏడాది ఉద్యోగులకు మంచిరోజులు! నైపుణ్యాలు, సామర్థ్యాలున్న వారికి వేతనాల పెంపు 30-40 శాతం - ఏఐ, మెషీన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ విభాగాల వారికి జాక్‌పాట్!

2025 సంవత్సరంలో భారత్‌లోని వివిధ రంగాల్లో వేతనాల పెరుగుదల ఎలా ఉండొచ్చు? అనే దానిపై 'మైఖేల్ పేజ్ 2025 శాలరీ గైడ్' నివేదిక విడుదలైంది. దీని ప్రకారం కార్పొరేట్ కంపెనీల్లో వార్షికంగా సగటున 6 నుంచి 15 శాతం దాకా వేతనాలు పెరగనున్నాయి. పరిశ్రమ, ఉద్యోగి పాత్ర, నైపుణ్యాల స్థాయి ఆధారంగా వేతనాల పెంపు గరిష్ఠంగా 30 నుంచి 40 శాతం దాకా ఉంటుందని అధ్యయన నివేదిక అంచనా వేసింది. అధునాతన/సరికొత్త నైపుణ్యాలను కలిగిన వారికి, నాయకత్వ స్థానాల్లో పనిచేసే సామర్థ్యమున్న వారికి గరిష్ఠ స్థాయిలో వేతనాల పెంపు ఉంటుందని విశ్లేషించింది. పదోన్నతులు (ప్రమోషన్లు) పొందే సీనియర్ ఉద్యోగులకు 20 నుంచి 30 శాతం దాకా వేతనాల పెంపు లభిస్తుందని పేర్కొంది.

**భారత్‌లోకి డజనుకుపైగా ప్రఖ్యాత ఫండ్ల రాకతో**

2024 సంవత్సరం తొలినాళ్లతో పోలిస్తే గత కొన్ని నెలల్లో భారత్‌లోని ఉద్యోగ మార్కెట్‌లో సానుకూల సంకేతాలు కనిపించాయని 'మైఖేల్ పేజ్ 2025 శాలరీ గైడ్' నివేదిక తెలిపింది. వివిధ రంగాల్లో ఉద్యోగాల భర్తీ వేగాన్ని పుంజుకుందని పేర్కొంది."దాదాపు డజనుకుపైగా ప్రపంచ ప్రఖ్యాత ప్రైవేటు ఈక్విటీ, సావరిన్, వెంచర్ క్యాపిటల్, రియల్ ఎస్టేట్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫండ్లు భారత్‌లోకి కార్యకలాపాలను విస్తరించాయి. భారత ఆర్థిక వ్యవస్థపై అవి ఉంచిన నమ్మకాన్ని ఈ పెట్టుబడులు ప్రతిబింబిస్తున్నాయి" అని నివేదిక విశ్లేషించింది."దేశంలోని వివిధ రంగాల ఉద్యోగులకు ఈ ఏడాది వేతనాల పెంపు 6 నుంచి 15 శాతం దాకా ఉండొచ్చు. దీన్ని సగటును మనం 9 శాతంగా పరిగణించవచ్చు. గతేడాది కూడా ఇంతే స్థాయిలో వేతనాలు పెరిగాయి. ఈసారి కూడా వివిధ రంగాల వేతనాల పెంపులో భారీ వ్యత్యాసాలు ఉంటాయి. నైపుణ్య స్థాయులు, పరిశ్రమ రకాన్ని బట్టి వేతన పెంపు నిర్ణయం అవుతుంది" అని పేజ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ అంకిత్ అగర్వాల్ చెప్పారు.

**వేతనాల పెంపులో టాప్ ఇవే**

"ఏఐ, మెషీన్ లెర్నింగ్ (ఎంఎల్), సైబర్ సెక్యూరిటీ, డాటా ప్రైవసీ, తయారీ విభాగం సారథి, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, బ్యాంకింగ్, ఫిన్ టెక్, ప్రైవేట్ ఈక్విటీ వెంచర్ క్యాపిటల్ సంస్థల్లోని ఉన్నత స్థాయి ఉద్యోగులకు ఈసారి వేతనాల పెంపు ఆకర్షణీయంగా ఉండొచ్చు. బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా రంగాల్లోని రిస్క్ మేనేజ్‌మెంట్, ఫైనాన్స్, కంప్లయన్స్, టెక్నాలజీ విభాగాల్లో పనిచేసే ఉద్యోగులకు వేతనాలు బాగా పెరిగే అవకాశం ఉంది. ఈ విభాగాల్లోని వారికి జాబ్ మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంటుంది" అని అంకిత్ అగర్వాల్ చెప్పారు.

**వేతనాలు ఎవరికి పెరుగుతాయంటే**

"మార్కెట్ అవసరాలకు అనుగుణమైన సామర్థ్యాలను కలిగిన వారికి వేతనాల పెంపు బాగా జరుగుతుంది. వేతనాల పెంపును కోరుకుంటే, నైపుణ్యాలను పెంచుకోక తప్పదు" అని ఆయన సూచించారు. క్లౌడ్ కంప్యూటింగ్, ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్, సైబర్ సెక్యూరిటీ నైపుణ్యాలు కలిగిన వారికి మార్కెట్లో మంచి డిమాండ్ ఉందన్నారు. ఈ స్కిల్స్ కలిగిన వారికి ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (%×శీ%), 5జీ, క్వాంటమ్ కంప్యూటింగ్ విభాగాల్లో మరిన్ని ఉద్యోగ అవకాశాలు ఏర్పడుతున్నాయని అంకిత్ అగర్వాల్.

# నిస్సాన్, హోండా చర్చలు విఫలం

**సంస్థల విలీనానికి బ్రేక్**

**హోండా, నిస్సాన్, మిత్సుబిషి విలీన చర్చలు విఫలం**

**ఎలక్ట్రిక్ వాహన విభాగంలో కలిసి పనిచేస్తామన్న హోండా, నిస్సాన్**




జపాన్‌కు చెందిన ప్రఖ్యాత వాహన తయారీ సంస్థలు హోండా, నిస్సాన్, మిత్సుబిషి వ్యాపారాల విలీనంపై జరుపుతున్న చర్చలు ఆగిపోయాయి. ఇక ఈ చర్చలను ఇంతటితో ఆపేయాలని మూడు కంపెనీలు నిర్ణయించుకున్నాయి. ఈమేరకు మూడు కంపెనీలు గురువారం ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి.'విలీన చర్చలను ఇక మేం ఆపేస్తున్నాం. అయితే ఎలక్ట్రిక్ వాహన తయారీ విభాగం కలిసి పనిచేయడాన్ని కొనసాగిస్తాం. మా మూడు కంపెనీలు కలిసిమెలిసి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతాయి. ఎలక్ట్రిక్ వాహనాల విభాగాల్లో పరస్పర సహకారాన్ని అందించుకుంటాయి' అని హోండా, నిస్సాన్ స్పష్టం చేశాయి.

**నిస్సాన్‌కు దక్కని ఊరట**

సంయుక్త హోల్డింగ్ కంపెనీని ఏర్పాటు చేసే అంశంపై చర్చలు జరుపుతున్నామని హోండా మోటార్, నిస్సాన్ మోటార్ కంపెనీలు 2024 డిసెంబరులో ప్రకటించాయి. ఆ సంయుక్త హోల్డింగ్ కంపెనీలో చేరే అంశాన్ని తాము కూడా పరిశీలిస్తున్నామని మిత్సుబిషి కంపెనీ వెల్లడించింది. హోండా, నిస్సాన్, మిత్సుబిషి కలిసి టయోటా, ఫోక్స్ వ్యాగన్, జనరల్ మోటార్స్, ఫోర్డ్‌కు ధీటుగా పెద్ద వాహన గ్రూపును ఏర్పాటు చేయాలని అప్పట్లో సంకల్పించాయి. ఒకవేళ ఈ విలీనం జరిగి ఉంటే జపాన్‌లోని రెండో అతిపెద్ద కార్ల తయారీ కంపెనీ నిస్సాన్‌కు ఊరట దక్కి ఉండేది. ఎందుకంటే గత కొన్నేళ్లుగా ఈ కంపెనీ కార్ల అమ్మకాలు చైనా, అమెరికాల్లో బాగా తగ్గిపోయాయి. కీలక స్థానాల్లోని ఉన్నతాధికారులు అకస్మాత్తుగా వైదొలిగారు. ఈ నేపథ్యంలో 2024 నవంబరులో నిస్సాన్ కీలక ప్రకటన చేసింది. వేలాది మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు వెల్లడించింది.

**చైనా కంపెనీల పోటీని ఎదుర్కొనేందుకే**


ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్ల మార్కెట్‌లో బీవైడీ లాంటి చైనా కంపెనీల హవా నడుస్తోంది. వాటి నుంచి ఎదురవుతున్న తీవ్ర పోటీ కారణంగా చాలా కార్ల తయారీ కంపెనీలు ఆటుపోట్లకు గురవుతున్నాయి. ఈ పోటీని తట్టుకునేందుకే గతేడాది మార్చి నెలలో తొలిసారిగా నిస్సాన్, హోండా కంపెనీలు ఎలక్ట్రిక్ వాహన విభాగంలో వ్యూహాత్మక భాగస్వామ్యంతో ముందుకెళ్లాలని నిర్ణయించుకున్నాయి.'చైనా ఎలక్ట్రిక్ కార్ల కంపెనీలకు పోటీ ఇచ్చేలా మేం తయారు కావాలి. 2030 నాటికి మేం మా సామర్థ్యాలను ఆ మేరకు పెంచుకోవాలి. దీనిపైనే మేం దృష్టి పెడతాం. లేదంటే మేం దెబ్బతింటాం' అని అప్పట్లో హోండా సీఈఓ తోషిహిరో మైబ్ వ్యాఖ్యానించారు. దీనిపై ఆనాడు తైవాన్ టెక్ కంపెనీ ఫాక్స్‌కాన్ ఛైర్మన్ యంగ్ లీయూ స్పందించారు. నిస్సాన్ కంపెనీ షేర్లను కొనేందుకు మేం ఆసక్తిగా ఉన్నామని, అవసరమైతే మా సాయాన్ని తీసుకోవచ్చని ఆయన అప్పట్లో ప్రకటించారు. మొత్తం మీద చైనా ఎలక్ట్రిక్ కార్ల కంపెనీలను ఎదుర్కొనేందుకు సంయుక్త వ్యూహరచన చేసే దిశగా హోండా, నిస్సాన్, మిత్సుబిషి ముందడుగు వేయలేకపోయాయి.

# జియో హాట్‌స్టార్ ఆవిష్కరణ.. ఇకపై ఐపీఎల్ ఫ్రీ కాదు!

రిలయన్స్ ఇండస్ట్రీస్, వాల్ట్ డిస్నీ కంపెనీల అనుబంధ సంస్థలుగా ఉన్న జియోస్టార్, జియో సినిమా, డిస్నీ ం హాట్‌స్టార్లను పరస్పరం విలీనం చేస్తూ సమగ్ర స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ 'జియో హాట్‌స్టార్(%జీఱశీనశీ్ఙుతీ%)'ను అధికారికంగా ప్రారంభించారు. ఈ విలీనంతో దేశంలోని తమ వినియోగదారులకు వినోదం, క్రీడలతోపాటు మరెన్నో ఎంటర్‌టైన్‌మెంట్ సదుపాయాలను అందించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఇరు సంస్థల అధికారులు తెలిపారు.

**సబ్ స్క్రిప్షన్ ప్లాన్ ఇలా..**

జియో హాట్ స్టార్ హైబ్రిడ్ సబ్ స్క్రిప్షన్ మోడల్‌ను ప్రవేశపెట్టింది. దీని ప్రకారం హాలీవుడ్ సినిమాలు మినహా ప్రతి నెలా పరిమిత గంటల పాటు వినియోగదారులు కంటెంట్‌ను ఉచితంగా వీక్షించవచ్చు. అంతకుమించి వీక్షించాలంటే మాత్రం సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సి ఉంటుంది. గతంలో ఐపీఎల్‌ను జియో, హాట్‌స్టార్‌లు ఫ్రీగా అందించేవి. కానీ మ్యాచ్‌ను పూర్తిగా వీక్షించాలంటే మాత్రం ఇకపై ప్రీమియం తీసుకోవాల్సి ఉంటుంది. ప్రకటనలతో కేవలం మొబైల్ మాత్రమే వీక్షించాలంటే త్రైమాసికానికి రూ.149 నుంచి సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌లు ప్రారంభమవుతాయని కంపెనీ తెలిపింది. యాడ్-ఫ్రీ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ త్రైమాసికానికి రూ.499గా నిర్ణయించారు. రెండు డివైజ్‌లకు సపోర్ట్ చేసేలా రెండు సూపర్ ప్లాన్ల(యాడ్ బేస్)ను తీసుకొచ్చింది. దీనికి త్రైమాసికానికి ధర రూ.299. ఏడాదికి రూ.899 చెల్లించాలి. ప్రకటనలు లేకుండా కంటెంట్ వీక్షించాలంటే ఏడాది వ్యాలిడిటీ ప్లాన్ ధర రూ.1499గా నిర్ణయించారు.




**ప్రస్తుత వినియోగదారులపై ప్రభావం**

జియో సినిమా, డిస్నీ ం హాట్‌స్టార్‌లను ప్రస్తుతం వాడుతున్న చందాదారులు జియో హాట్‌స్టార్‌కు మారుతారు. జియో సినిమా ప్రీమియం చందాదారులు తమ ప్లాన్‌ల మిగిలిన కాలవ్యవధి కోసం జియో హాట్ స్టార్ ప్రీమియంకు మైగ్రేట్ అవుతారు. డిస్నీం హాట్‌స్టార్ సబ్‌స్క్రైబర్లు మూడు నెలలపాటు అదే ప్లాన్‌లో కొనసాగి తర్వాత జియో హాట్‌స్టార్‌కు మారే అవకాశం ఉందని కంపెనీ తెలిపింది.

**జియో హాట్‌స్టార్‌లో కంటెంట్..**

డిస్నీ, ఎన్‌బీసీ యూనివర్సల్ పీకాక్, వార్నర్ బ్రదర్స్, డిస్కవరీ, హెచ్‌బీఓ, పారామౌంట్.

ప్రాంతీయ, బాలీవుడ్ సినిమాలు, టీవీ షోలు.

ఎక్స్‌క్లూజివ్ ఒరిజినల్స్ అండ్ రియాలిటీ షోలు, డ్రామా, థ్రిల్లర్స్, ఎంగేజింగ్ రియాలిటీ కంటెంట్.

ఐపీఎల్, డబ్ల్యూపీఎల్, ఐసీసీ ఈవెంట్లు వంటి ప్రీమియర్ క్రికెట్ టోర్నమెంట్లు, ప్రీమియర్ లీగ్, వింబుల్డన్, ప్రో కబడ్డీ, ఐఎస్ఎల్ వంటి ప్రపంచ క్రీడా ఈవెంట్లు.

# యాప్ స్టోర్‌లో టిక్‌టాక్ పునరుద్ధరణ!




చైనాకు చెందిన బైట్‌డ్యాన్స్ యాజమాన్యంలోని టిక్‌టాక్ యాప్‌ను తన యూఎస్ యాప్ స్టోర్‌లో పునరుద్ధరిస్తున్నట్లు యాపిల్ ప్రకటించింది. కొంతకాలంగా యాప్‌పై నిషేధం ఉంది. దాంతో ఆపరేటింగ్ సిస్టమ్ సర్వీసులు అందిస్తున్న కంపెనీలు ఈ యాప్‌ను తొలగించాయి. ఈ యాప్‌ను హోస్ట్ చేసినందుకు కంపెనీలు జరిమానాలు ఎదుర్కోబోవని తాజాగా అమెరికా అటార్నీ జనరల్ పామ్ బోండీ హామీ ఇచ్చారు. దాంతో తిరిగి యూఎస్‌లోని యాప్ స్టోర్‌లో యాపిల్ దీన్ని పునరుద్ధరించాలని నిర్ణయించుకుంది.

**అసలు వివాదం ఏమిటి?**

చైనాకు చెందిన బైట్‌డ్యాన్స్ ఆధ్వర్యంలోని టిక్‌టాక్‌ను 2025 జనవరి 19 నాటికి అమెరికాకు చెందిన ఓ కంపెనీకి విక్రయించాలనేలా గతంలో ఆంక్షలు విధించారు. ఈ నిషేధాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలనేలా టిక్‌టాక్ అమెరికా ఉన్నత? న్యాయస్థానాన్ని అభ్యర్థించింది. దాంతో 2025 జనవరి 10న కంపెనీ వాదనలు వినడానికి న్యాయస్థానం అంగీకరించింది. టిక్‌టాక్‌పై నిషేధం ఉత్తర్వులను తాము అధికారంలోకి వచ్చేదాకా నిలుపుదల చేయాలని ట్రంప్ తరఫు లాయర్లు కోర్టును కోరారు. అయినాసరే వ్యక్తుల వ్యక్తిగత డేటా భద్రత కంటే దేశభద్రత ముఖ్యమని తేల్చిచెబుతూ కోర్టు 2025 జనవరి 17న వ్యాఖ్యానించింది.

**భద్రతపై ఆందోళనలు**

అమెరికాలో జాతీయ భద్రతా ఆందోళనల కారణంగా ఈ యాప్‌పై చాలా విమర్శలొచ్చాయి. దాంతో గత అమెరికా ప్రభుత్వం ప్రాథమికంగా దర్యాప్తు జరిపింది. అమెరికా దేశ భద్రతకు భంగం వాటిల్లేలా స్థానికుల నుంచి సున్నితమైన సమాచారాన్ని సేకరించి దాన్ని చైనాలోని డేటా సెంటర్లలో స్టోర్ చేస్తున్నారని ప్రాథమికంగా నిర్ధారించింది. యూజర్ లోకేషన్లు, ప్రైవేట్ సందేశాలతో సహా అమెరికన్ యూజర్ల నుంచి టిక్‌టాక్ పెద్దమొత్తంలో డేటా సేకరించి దేశ భద్రతకు భంగం కలిగించేలా డేటాను చైనా ప్రభుత్వం యాక్సెస్ చేస్తుందనే ఆందోళనలు వ్యక్తమయ్యాయి. అమెరికన్లు చూసే కంటెంట్‌ను తారుమారు చేయడానికి, ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేయడానికి లేదా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేయడానికి టిక్‌టాక్‌ను వినియోగిస్తున్నారనే భయాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో బైట్‌డ్యాన్స్ 2025 జనవరి 19 లోగా టిక్‌టాక్‌ను అమెరికా కంపెనీకి విక్రయించాలని లేదా నిషేధాన్ని ఎదుర్కోక తప్పదని 2024 ఏప్రిల్‌లో ఒక చట్టం ఆమోదించారు. ద్వైపాక్షిక మద్దతుతో ఈ చట్టాన్ని రూపొందించి జో బైడెన్ దానిపై సంతకం చేశారు. దాంతో కంపెనీ అమెరికా ఉన్నత న్యాయస్థానం ముందు తన వాదనలు వినిపించింది. ట్రంప్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా టిక్‌టాక్‌ను పునరుద్ధరించే ప్రణాళికలను ప్రకటించారు. 75 రోజుల పాటు నిషేధం అమలును వాయిదా వేస్తూ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేశారు. ట్రంప్ ప్రమాణ స్వీకారానికి ముందు టిక్‌టాక్ తన సేవలను పునరుద్ధరించినట్లు ధ్రువీకరించింది.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332